

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 437 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 19 జూలై 2025 | వెల : 4/-

# క్రెడిట్ వార్ షురూ



- ప్రాజెక్టులు, వాటి ఖర్చుల లెక్కలు, అవినీతి ఆరోపణలు, అంకెలు-రంకెలు పక్కకుపోయాయి.
- ప్రస్తుతం నీటి పారుదల రాజకీయం ప్రవహిస్తోంది
- ప్రాజెక్టుల చుట్టూ లేటెస్ట్ పొలిటికల్ రౌండ్ షురూ అయింది
- ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల విషయంలో అధికార ప్రతిపక్షాల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి.
- గత బీఆర్ఎస్ సర్కార్ సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని అధికార కాంగ్రెస్ ఆరోపిస్తోంది.

హైదరాబాద్

తెలంగాణ వాటర్ వార్‌లో నయా ట్రెండ్ షురూ అయింది. ప్రాజెక్టులు, వాటి ఖర్చుల లెక్కలు, అవినీతి ఆరోపణలు, అంకెలు-రంకెలు పక్కకుపోయాయి. ప్రస్తుతం నీటి పారుదల రాజకీయం ప్రవహిస్తోంది. ప్రాజెక్టుల చుట్టూ లేటెస్ట్ పొలిటికల్ రౌండ్ షురూ అయింది. ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల విషయంలో అధికార ప్రతిపక్షాల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. గత బీఆర్ఎస్ సర్కార్ సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని అధికార కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ప్రాజెక్టుల నుంచి కాంగ్రెస్ సర్కార్ విడుదల చేస్తున్న ప్రతి నీటిబొట్టు తమ కష్టమే అంటోంది గులాబీ పార్టీ. నీటి విడుదల తమ పుణ్యమే అంటూ క్లెయిమ్ చేసుకుంటోంది బీఆర్ఎస్..లేటెస్టుగా భద్రాద్రి సీతారామ ప్రాజెక్ట్ నుంచి గోదావరి జలాలను విడుదల చేశారు. అశ్వాపురం మండలం బీ.జీ. కొత్తూరు దగ్గర..

- మిగతా3లో



## ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్లు

- సీఎం సిద్ధూ కీలక నిర్ణయం
- పార్టీలో అంతర్గతంగా జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మొత్తాన్ని ఇచ్చేందుకు సీఎం అంగీకరించారు.
- నిధుల జాప్యంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కీలకమైన ప్రాజెక్టులు కుంటుపడుతున్నాయి
- ఈ విషయాన్ని సూర్జేవాలా సీఎం, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.



## మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది మసూద్ అజార్ 'జాడ' కనిపెట్టేశారు!

- పాక్ చెబుతున్నది ఎంతమాత్రం నిజం కాదనే విషయాన్ని భారత ఇంటెలిజెన్స్ వర్గాలు తేటతెల్లం చేశాయి
- మసూద్ అజార్ పాక్‌లో ఉన్న విషయాన్ని భారత్ ఇంటెలిజెన్స్ నిఘా వర్గాలు పసిగట్టేశాయి.



## 10 ఏళ్లుగా ఈ ప్రభుత్వం మా బావను వెంటాడుతోంది

- ఓ భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడిన కేసులో రాబర్ట్ వాద్రాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఛార్జిషీటు దాఖలు చేసిన సంగతి తెలిసిందే.
- దురుద్దేశంతో, రాజకీయ కక్షతో పెట్టిన ఈ కేసును ఎదుర్కొనేందుకు రాబర్ట్ వాద్రా, ప్రియాంకల కుటుంబానికి తాను అండగా ఉంటా



## రాష్ట్రంలోని హైడల్ ప్రాజెక్టులను పర్యవేక్షిస్తున్నాం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆధునీకరణ జరగాల్సి ఉంది
- "ఏడాదిలో 2వేల మెగావాట్ల అధిక విద్యుత్ డిమాండ్ ఏర్పడింది
- ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరుగుతోంది.

నాగార్జునసాగర్

రాష్ట్రంలోని హైడల్ ప్రాజెక్టులన్నింటినీ పర్యవేక్షిస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆధునీకరణ

- మిగతా3లో

# పాలమూరు అంటే ఎందుకింత చిన్నచూపు?

- అక్కున చేర్చుకున్న పాలమూరుకు కేసీఆర్ చేసిందేమిటి?
- అత్యంత వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి ప్రభుత్వం అండగా ఉంటుంది
- శ్రీశైలం ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులకు ఎందుకు న్యాయం చేయలేదు
- జీవో 98 ద్వారా ఇవ్వాల్సిన పరిహారం ఎందుకు ఇవ్వలేదు
- వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్పిస్తామని చెప్పి కేసీఆర్ మాట తప్పారు
- అలంపూర్, అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతాల్లో ఉన్న ఈ వర్గాలకు ఎందుకు న్యాయం చేయలేదు.



కొల్లాపూర్

తెలంగాణలోని ప్రాజెక్టులకు ఉమ్మడి రాష్ట్రం లో కంటే కేసీఆర్ సీఎం అయ్యాక ఎక్కువ అన్యాయం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. పాలమూరు ప్రజలు ఆయన్ను అక్కున చేర్చుకుని ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతానికి ద్రోహం చేశారని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అత్యంత వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. "పాలమూరు బిడ్డలు కేసీఆర్‌ను అక్కున చేర్చుకుని పార్లమెంట్‌కు పంపారు. సీఎం అయిన తర్వాత ఈ గడ్డకు ఆయన చేసిందేమిటి? శ్రీశైలం ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులకు ఎందుకు న్యాయం చేయలేదు. జీవో 98 ద్వారా

- మిగతా3లో

# నేను సవాల్ స్వీకరిస్తున్నా.. చర్చకు రమ్మంటే పారిపోయావు

- తిప్పి తిప్పి కొడితే నువ్వు కూడా మూడు ఫీట్లు లేవు..
- సీఎం రేవంత్‌పై కేటీఆర్ ఫైర్
- మా జగదీశ్ రెడ్డిని పట్టుకుని మూడు ఫీట్లు అన్నడు రేవంత్ రెడ్డి.
- ఆయనేదో పెద్ద అమితాబ్ బచ్చన్ అన్నట్టు
- కొద్దిగా నీకు కూడా టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఉన్నాయి
- ఎత్తెత్తు షూ వేసుకుని.. ఎత్తెత్తు కుర్చీలో కూర్చోగానే పెద్దోడివి అయిపోతావా..?
- మిస్ వరల్డ్ పోటీలు పెట్టి.. మిస్ ఇంగ్లండ్‌ను ఇద్దరు కాంగ్రెస్ నేతలు వేధించినట్లు వార్తలు వచ్చాయి.



ఖమ్మం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఆయనేదో పెద్ద అమితాబ్ బచ్చన్ అన్నట్టు రేవంత్ రెడ్డి ఫీలవుతున్నాడు.. తిప్పి తిప్పి కొడితే నువ్వు కూడా మూడు ఫీట్లు లేవని సీఎంను ఉద్దేశించి కేటీఆర్ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. మా జగదీశ్ రెడ్డిని పట్టుకుని మూడు ఫీట్లు అన్నడు రేవంత్ రెడ్డి. ఆయనేదో పెద్ద అమితాబ్ బచ్చన్ అన్నట్టు. తిప్పి తిప్పి కొడితే నువ్వు మూడు ఫీట్లు లేవు. నువ్వేదో పెద్ద పోటుగాడిలాగా మూడు ఫీట్లు అని డైలాగులు. మనది మనం మరిచిపోతే ఎట్ల. కొంచెం ఎత్తు కుర్చీలో కూర్చోగానే అంత టెంపర్ వస్తదా..? కొద్దిగా నీకు కూడా

- మిగతా3లో



## యాదగిరిగుట్ట వరకు ఎంఎంటీఎస్ విస్తరణ


- "తెలంగాణలో హైదరాబాద్ మినహా ఇతర పట్టణాల్లో విమానాశ్రయాలు లేవు
- కేంద్రం ఎన్ని సార్లు అడిగినా గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు
- కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కేంద్రం వేగంగా పూర్తి చేస్తోంది

# నిమిష ప్రియ కేసు..
# అది కేంద్రాన్నే అడగండి



**దిల్లీ:** యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటోన్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసులో ఉత్కంఠ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ కేసులో బాధిత కుటుంబంతో మాట్లాడేందుకు తాము యెమెన్‌కు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని నిమిష తరఫున బృందం సుప్రీంకోర్టును కోరింది. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ.. అందుకోసం కేంద్ర ప్రభుత్వం వద్దకే వెళ్లాలని సూచించింది. నిమిష ప్రియ కేసుపై తాజాగా అత్యున్నత న్యాయస్థానం మరోసారి విచారణ జరిపింది. ఈసందర్భంగా ఆమెకు మరణశిక్ష అమలును యెమెన్ తాత్కాలికంగా నిలిపివేసిన విషయాన్ని కేంద్రం ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లింది. ఈ కేసులో తమవైపు నుంచి చర్యలు కొనసాగుతున్నాయని కేంద్రం తరఫున అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి కోర్టుకు తెలిపారు. ఆమె క్షేమంగా స్వదేశానికి తిరిగిరావాలని ప్రభుత్వం కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందనపై ధర్మాసనం సంతృప్తి వ్యక్తంచేసింది. నిమిష ప్రియ కేసులో కేంద్రం సాధ్యమైన ప్రయత్నాలు చేస్తోందని తెలిపింది. విచారణ సందర్భంగా నిమిష ప్రియ తరఫున న్యాయవాదుల బృందం కోర్టుకు ఓ అభ్యర్థన చేసింది. ఈ కేసులో బాధిత కుటుంబంతో సంప్రదింపులు జరిపేందుకు వీలుగా యెమెన్ వెళ్లేందుకు తమకు అనుమతి ఇవ్వాలని కోరింది. దీనిపై స్పందించిన ధర్మాసనం.. ప్రస్తుతం ఆ దేశానికి వెళ్లకుండా ప్రయాణ ఆంక్షలు ఉన్నందున దీనిపై కేంద్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొంది. ఇందుకోసం ప్రభుత్వం వద్ద అభ్యర్థన చేసుకునేలా పిటిషనర్లకు అనుమతి కల్పించింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను ఆగస్టు 14వ తేదీకి వాయిదా వేసింది. యెమెన్ దేశస్థుడి హత్య కేసులో నిమిష ప్రియకు జులై 16న మరణశిక్ష అమలుచేయాల్సిఉండగా.. చివరి నిమిషంలో అక్కడి ప్రభుత్వం దీన్ని వాయిదా వేసింది. బ్లడ్ మనీపై బాధిత కుటుంబంతో చర్చలు జరిపేందుకు మరింత సమయం ఇవ్వాలని భారత ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు ఆ దేశం సానుకూలంగా స్పందించింది. అయితే, ఈ బ్లడ్ మనీకి తాము ఎన్నటికీ అంగీకరించబోమని బాధిత కుటుంబం చెబుతోంది. దీంతో ఈ కేసు ఎలా ముగుస్తుందోన్న ఉత్కంఠ నెలకొంది.

# ఆ కాన్సెర్ట్‌తో లైఫ్ మారిపోయింది...
# లవర్‌తో అడ్డంగా దొరికిపోయిన భర్త




**ముంబై :** ఆటల పోటీలు జరుగుతున్నప్పుడు.. మ్యూజిక్ కాన్సర్ట్‌లు జరుగుతున్నప్పుడు మైమరిపోయే జంటల్ని చూపించడం సహజం. ఇలా చూపించినప్పుడు ఆ జంటలు సంతోషపడతాయి. కానీ ఒక్కో సారి అవి వారి జీవితాలను తలకిందులు చేస్తాయి. ఇలాంటిదే ఒకటి అమెరికాలోని మసాచుసెట్స్‌లోని బోస్టన్‌లో గిల్లెట్ స్టేడియంలో జరిగిన కోల్డ్‌ప్లే కన్సర్ట్ లో చోటు చేసుకుంది. కన్సర్ట్ సందర్భంగా స్టేడియం జంబోట్రాన్‌లో "కిస్ క్యామ్" సెగ్మెంట్ సమయంలో, ప్రేక్షకులలో ఉన్న జంటలపై కెమెరా ఫోకస్ చేస్తుంది. ఇలా ఓ జంటపై ఫోకస్ చేసింది. కోల్డ్‌ప్లే కాన్సర్ట్ జోరుగా సాగుతున్న సమయంలో వయసులో కాస్త పెద్దగా ఉన్న జంట మైమరిచి పోయి ఆస్వాదిస్తున్నారు. లైటింగ్ వేసేవాళ్లు..కెమెరామెన్ ఒక్క సారి ఆ జంటకు హైలెట్ చేశారు. తమను లైవ్ లో చూపిస్తున్నారని తెలియగానే ఆ లవర్ ఒక్క సారిగా కిందకు వంగి ఎవరికీ కనిపించకుండా వెళ్లిపోయాడు. అక్కడే అసలు విషయం బయటపడింది. వారిద్దరూ భార్యా భర్తలు లేదా .. లవర్స్ కాదని.. ఇల్లీగల్ వ్యవహారంలో ఉన్న వాళ్లని గుర్తించారు. ఆ ఇల్లీగల్ లవర్ ఎవరంటే.. ఆస్ట్రోనమర్ కంపెనీ అఖా అయిన ఆండీ బైరన్ , ఆయనతో పాటు కాన్సర్ట్ కు వచ్చిన లవర్ అదే కంపెనీలో చీఫ్ పీపుల్ ఆఫీసర్ క్రిస్టిన్ కాబట్‌లుగా గుర్తించారు. వీరిద్దరూ సన్నిహితంగా ఉన్నారు. బైరన్ కాబట్‌ను వెనుక నుండి కౌగిలించుకున్నారు. తమను జంబోట్రాన్‌పై చూసిన వెంటనే, ఇద్దరూ ఇబ్బందిగా స్పందించారు. బైరన్ ఒక అడ్డుగోడ వెనుక దాక్కున్నాడు. కాబట్ తన ముఖాన్ని చేతులతో కప్పుకుంది. ఈ ఘటనను ఒక ప్రేక్షకుడు వీడియో తీసి సోషల్ మీడియా లో షేర్ చేశాడు. క్షణాల్లో వైరల్ గా మారింది. బైరన్, కాబట్‌ల మధ్య జరుగుతున్న వ్యవహారం బట్టబయలైంది. వీరిద్దరికీ వేర్వేరు కుటుంబాలు ఉన్నాయి. ఆస్ట్రోనమర్ కంపెనీ అఖాగా బైరన్ ఉన్నారు. ఇది న్యూయార్క్ ఆధారిత డేటా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు ఎఐ కంపెనీ, 2022లో యూనికార్న్ స్థాయి (1 బిలియన్ డాలర్ల విలువ) సాధించింది. బైరన్ 2023 జూలై నుండి అఖాగా ఉన్నాడు. అతను మేగన్ కెర్రిగన్ బైరన్‌తో వివాహం చేసుకున్నాడు . వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీరు బోస్టన్‌కు సమీపంలోని నార్త్‌బోరోలో నివసిస్తున్నారు. ఈ ఘటన తర్వాత బైరన్ తన లింక్డ్ఇన్ ప్రొఫైల్‌ను తొలగించాడు. బైరన్ లవర్ కాబట్ 2024 నవంబర్ నుండి ఆస్ట్రోనమర్‌లో చీఫ్ పీపుల్ ఆఫీసర్‌గా ఉన్నారు. కెన్నెత్ సి. థార్న్‌బైను వివాహం చేసుకుంది. కాబట్ పలు కంపెనీలలో హెచ్ ఆర్ గా పని చేశారు. ఈ ఘటన బైరన్ మరియు కాబట్‌ల వ్యక్తిగత జీవితాలపై, అలాగే ఆస్ట్రోనమర్ కంపెనీపై పడుతుందని అంచనా వేస్తున్నారు. ఈ వీడియోతో వారి జీవితాలు తలకిందులయ్యాయని అందరూ సెటైర్లు వేస్తున్నారు.

# అడుగు దూరంలో ట్రేడ్ డీల్



%భారత్-యూఎస్ వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసేందుకు అడుగు దూరంలోనే ఉన్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. వైట్‌హౌజ్‌లో ట్రంప్ విలేకరులతో మాట్లాడుతూ.. భారత్‌తో ఒప్పందానికి తాము చాలా దగ్గరగా ఉన్నామని చెప్పారు. బ్రాడ్ కాస్టర్ రియల్ అమెరికాస్ వాయిస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాబోయే వాణిజ్య ఒప్పందాల గురించి అడిగినప్పుడు భారత్‌తో ఒప్పందం త్వరలో కొలిక్కి వస్తుందని తెలిపారు. భారీ సుంకాలు అమల్లోకి రాకముందే ఒక ఒప్పందానికి రావాలనే లక్ష్యంతో భారత్, అమెరికా కొన్ని నెలలుగా తీవ్ర చర్చలు జరుపుతున్నాయి. విస్తృత వాణిజ్య విధానంలో భాగంగా ఏప్రిల్ 2న భారత వస్తువులపై 27 శాతం సుంకాలను ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. తొలుత జులై 9 వరకు సుంకాలను నిలిపివేయగా, ఆ తర్వాత అమెరికా ఆగస్టు 1 వరకు గడువును పొడిగించింది.

**యూఎస్‌లో ప్రత్యేక బృందం**

ఈ ఒప్పందంపై చర్చల కోసం భారత ప్రతినిధి బృందం అమెరికాలో ఉందని భారత ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ రాయిటర్స్ తెలిపింది. గత నెలలో భారత అధికారుల బృందం మరో దఫా చర్చల కోసం వాషింగ్టన్ పర్యటనను పొడిగించడంతో ఈ ఒప్పందంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే ఈ డీల్‌పై ఇరు పక్షాలు ఆశావహంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగా యూఎస్ ఉత్పత్తులు కొన్ని భారత మార్కెట్‌లోకి ప్రవేశించబోతున్నట్లు ట్రంప్ సంకేతాలిచ్చారు.

**ఇండోనేషియా తరహాలోనే?**

ఇండోనేషియాతో ఇటీవల కుదుర్చుకున్న ఒప్పందం తరహాలోనే భారత్‌తో ఒప్పందం ఉండవచ్చునే అంచనాలు వెలువడుతున్నాయి. ఇరు వర్గాల మధ్య చర్చలు శరవేగంగా జరుగుతున్నాయని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. అయితే, భారత్ డెడ్ లైన్ల ఆధారంగా మరిన్ని చర్చలు జరపదని, జాతీయ ప్రయోజనాలకు ఉపయోగపడే ఒప్పందాలను మాత్రమే చేసుకుంటుందని ఆయన ఇటీవల చెప్పారు. ఇప్పటివరకు ద్వైపాక్షిక వాణిజ్యం 190 బిలియన్ డాలర్లకు చేరుకోవడంతో అమెరికా భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. ఈ సంఖ్యను రెట్టింపు చేసి 500 బిలియన్ డాలర్లకు చేర్చాలని ట్రంప్, మోదీ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు.

## ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్లు



**ఇంటర్నెట్‌డెస్క్:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక నిర్ణయం తీసుకున్నారు. అభివృద్ధి పనుల నిమిత్తం ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్ల గ్రాంట్ విడుదల చేసేందుకు ఆమోదం తెలిపారు. పార్టీలో అంతర్గతంగా జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మొత్తాన్ని ఇచ్చేందుకు సీఎం అంగీకరించారు. తమ నియోజవర్గాల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు సరిపోవడం లేదని కర్ణాటక పార్టీ ఇంఛార్జి రణదీప్ సూర్జేవాలా వద్ద ఇటీవల ఎమ్మెల్యేలు మొరపెట్టు కున్నారు. బెంగళూరులోని పార్టీ ఆఫీస్‌లో విడివిడిగా ఒక్కో ఎమ్మెల్యే ఆయనతో మాట్లాడారు. నిధుల జాప్యంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కీలకమైన ప్రాజెక్టులు కుంటుపడుతున్నాయని చెప్పారు. ఈ విషయాన్ని సూర్జేవాలా సీఎం, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. దీనిపై అంతర్గతంగా జరిగిన చర్చ అనంతరం.. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కేటాయింపుల విడుదలకు ముఖ్యమంత్రి అంగీకరించారు. దీంతో ప్రతి ఎమ్మెల్యే రూ.50 కోట్ల గ్రాంట్‌ను పొందనున్నారు. ఇదిలా ఉంటే.. నిధుల విడుదలలో జాప్యంపై ఎమ్మెల్యేల్లో కొద్దికాలంగా తీవ్ర అసహనం నెలకొంది. ఈ విషయమై గత నెల కాగ్వాడ్ ఎమ్మెల్యే రాజు కగే.. సొంత ప్రభుత్వంపై బహిరంగంగా అసహనం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు ముందుకు సాగడంలేదని, ఈ వైఫల్యంపై తాను నిరాశ చెందానని విమర్శలు చేశారు. అలాగే రాజీనామాకు సిద్ధపడ్డారు. ఈ క్రమంలోనే తాజా నిర్ణయం వెలువడింది. ఇదిలా ఉంటే.. కొద్దిరోజులుగా కర్ణాటక రాజకీయాలు చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందని ప్రచారం జరుగుతుండటం, అగ్రనాయకులు వాటిని తోసిపుచ్చుతున్న పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మరోపక్క, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతు కోసం ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంలు బేరసారాలు మొదలుపెట్టారని భాజపా ఆరోపిస్తోంది. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు వాళ్లిద్దరూ సిద్ధంగా ఉన్నారని విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు భాజపా ప్రయత్నాలు చేస్తోందని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే చేసిన వాదనను తోసిపుచ్చుతూ.. ఈ విధంగా స్పందించింది.

## మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది
## మసూద్ అజార్ 'జాడ' కనిపెట్టేశారు!



**కరాచీ:** గ్లోబల్ టెర్రరిస్టు, భారత మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టు మసూద్ అజార్ తమ దేశంలో లేడని బుకాయిస్తు వస్తున్న పాకిస్తాన్ దొంగ బుద్ధి మరోసారి బయటపడింది. పాక్ చెబుతున్నది ఎంతమాత్రం నిజం కాదనే విషయాన్ని భారత ఇంటెలిజెన్స్ వర్గాలు తేటతెల్లం చేశాయి. మసూద్ అజార్ పాక్‌లో ఉన్న విషయాన్ని భారత్ ఇంటెలిజెన్స్ నిఘా వర్గాలు పసిగట్టేశాయి. పీవోకే(పాక్ ఆక్రమిత కశ్మర్) పరిధిలో గిల్జిట్ బాలిస్తాన్ ప్రాంతంలో మసూద్ సంచరించిన విషయాన్ని తాజాగా వెల్లడించాయి. మసూద్ అజార్ కదలికల్ని అత్యంత దగ్గరగా నిశితంగా పరిశీలిస్తున్న భారత్ ఇంటెలిజెన్స్.. బహవల్పూర్‌కు వెయ్యి కిలోమీటర్ల దూరంలో మసూద్ నివాస జాడలు ఉన్నట్లు తెలిపింది. ఇటీవల మసూజ్ అజాయర్ స్కర్దూ, సద్‌పారా ఏరియాల్లో కనిపించిన విషయాన్ని కూడా ఇంటెలిజెన్స్ స్పష్టం చేసింది. అక్కడ ప్రధానంగా పలు ప్రైవేటు, గవర్నమెంట్ గెస్ట్ హౌస్‌ల్లో మసూద్ కనిపించాడు. కాగా, ఇటీవల ఆల్ అజీరాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాకిస్తాన్ మాజీ విదేశాంగ మంత్రి బిల్వాల్ భుట్టో జర్దారీ మాట్లాడుతూ.. మసూద్ అజార్ తమ దేశంలో లేడంటూ చెప్పుకొచ్చారు. ఒకవేళ పాకిస్తాన్‌లో ఉన్నాడని భారత్ సమాచారం ఇస్తే తాము సంతోషంగా అతన్ని అరెస్ట్ చేస్తామని కూడా బుకాయించే యత్నం చేశారు. ఇప్పుడు పాకిస్తాన్‌లోనే అజార్ ఉన్నాడని భారత ఇంటెలిజెన్స్ స్పష్టం చేసిన తరుణంలో బిల్వాల భుట్టో ఏమంటాడో చూడాలి

**భారత్‌లో ఉగ్రదాడులకు సూత్రధారి**

భారత్‌లో ఇప్పటివరకూ జరుగుతూ వచ్చిన ఉగ్రదాడుల వెనుక మసూద్ అజార్‌ది కీలక పాత్ర. 2016లో పఠాన్‌కోట్‌లో ఎయిర్‌బేస్‌పై జరిగిన దాడితో పాటు 2019లో పుల్వామా ఉగ్రదాడిలో 40 మంది భారత సైనికుల్ని పొట్టన పెట్టుకున్న ఘటనలో కూడా మసూద్ అజార్ 'పాత్ర ఉంది. ఆ నేపథ్యంలో భారత్ మోస్గ్ వాంటెడ్ ఉగ్రవాదిగా మసూద్ అజార్ ఉన్నాడు.

## 10 ఏళ్లుగా ఈ ప్రభుత్వం మా బావను వెంటాడుతోంది



**ఇంటర్నెట్‌డెస్క్:** గత పదేళ్లుగా ఈ కేంద్ర ప్రభుత్వం తన బావను (రాబర్ట్ వాద్రాను ఉద్దేశిస్తూ) వెంటాడుతూనే ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఓ భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడిన కేసులో రాబర్ట్ వాద్రాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఛార్జిషీటు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపైనే శుక్రవారం రాహుల్ ఎక్స్ వేదికగా స్పందించారు. గత పదేళ్లుగా ఈ ప్రభుత్వం తన బావను వెంటాడుతూనే ఉందని రాహుల్ మండిపడ్డారు. ఈ తాజా ఛార్జిషీటు కూడా ఆ కోవకు చెందినదేనని విమర్శించారు. దురుద్దేశంతో, రాజకీయ కక్షతో పెట్టిన ఈ కేసును ఎదుర్కొనేందుకు రాబర్ట్ వాద్రా, ప్రియాంకల కుటుంబానికి తాను అండగా ఉంటానని రాహుల్ హామీ ఇచ్చారు. ఈసందర్భంగా వీటిని తట్టుకునే ధైర్యం వారందరికీ ఉందని, నిజం ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. హరియాణాలోని శికోహ్‌పుర్‌లో భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడినట్లు రాబర్ట్ వాద్రాపై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఈడీ ఇప్పటికే పలుమార్లు ఆయనను విచారించింది. ఈ క్రమంలో గురువారం ఆయనపై అభియోగ పత్రాన్ని దాఖలు చేసింది. వాద్రా సంస్థ స్కైలైట్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్, ఆయనతో సంబంధం ఉన్న సత్యానంద్ యాజీ, కేవల్ సింగ్‌లను, వారి సంస్థ ఓంకారేశ్వర్ ప్రాపర్టీస్ సహా మొత్తం 11 సంస్థల పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ చేర్చింది. వాద్రాకు చెందిన రూ.37.64 కోట్ల విలువైన 43 స్థిరాస్తులను దర్యాప్తు సంస్థ జప్తు చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇక, ఈడీ ప్రకారం.. వాద్రా కంపెనీ 2008 ఫిబ్రవరిలో శికోహ్‌పుర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ.7.5 కోట్లుగా పేర్కొంది. నాలుగేళ్ల తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ సంస్థ అయిన డీఎల్ఎఫ్‌కు రూ.58 కోట్లకు విక్రయించింది. ఈ లావాదేవీలపై మనీలాండరింగ్ ఆరోపణలొచ్చాయి. ఈ నేపథ్యంలో 2018లో వాద్రా పేరును ఈడీ ఎఫ్ఐఆర్‌లో చేర్చింది. ఆయనతో పాటు నాటి హరియాణా ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, రియల్ ఎస్టేట్ సంస్థ డీఎల్ఎఫ్, ఓ ప్రాపర్టీ డీలర్ పేరును ప్రస్తావించింది.

# నేను సవాల్ స్వీకరిస్తున్నా.. చర్చకు రమ్మంటే పారిపోయావు.

-మొదటిపేజీ తరువాయి

టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఉన్నాయి. ఎత్తెత్తు షూ వేసుకుని.. ఎత్తెత్తు కుర్చీలో కూర్చోగానే పెద్దోడివి అయిపోతావా..? అమితాబ్ బచ్చన్ అయిపోతావా..? అని సీఎం రేవంత్‌ను కేటీఆర్ నిలదీశారు. మిస్ వరల్డ్ పోటీలు పెట్టి.. మిస్ ఇంగ్లండ్‌ను ఇద్దరు కాంగ్రెస్ నేతలు వేధించినట్లు వార్తలు వచ్చాయి. నన్ను వేశ్యలాగా చూశారని, ఇంత నికృష్టపు ప్రభుత్వం ఎక్కడా లేదంటూ పోటీల్లో నుంచి మధ్యలో వెళ్లిపోయినట్లు ఆమె పేర్కొన్నారు. కనీసం ఆ నేతలపై యాక్షన్ తీసుకున్నావా..? రాష్ట్ర పరువు అంతర్జాతీయంగా మంట గలిపినందుకు ఆడకూతుర్లకు క్షమాపణలు చెప్పావా..? నీదో ప్రభుత్వం.. నువ్వో ముఖ్యమంత్రివి. రోత మాటలు, నికృష్టపు డైలాగులతో వైఫల్యాలను దాచుకుంటున్నావ్ అని కేటీఆర్ మండిపడ్డారు. వెన్నుపోటు పోవడం అనేది రేవంత్ రెడ్డి కొత్తేం కాదు.. వెన్నతో పెట్టిన విద్య.. నమ్మి ఓటేసిన పాపానికి దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా రాష్ట్ర ప్రజల గొంతు కోసిన కసాయి రేవంత్ రెడ్డి. నాడు నోట్ల కట్టలతో అడ్డంగా దొరికిండు. ఈ రోజు ప్రజల నోట్లో మట్టి కొడుతుండు. త్యాగాలు, పోరాటాలు, బలిదానాలతో ఏర్పడ్డ ఈ తెలంగాణకు ఇలాంటి నికృష్టుడు మనకు సీఎంగా ఉండడం మనందరికీ అవమానం. కేసీఆర్ ప్రభుత్వంలో పదేండ్లు రైతు పొలంలో నీళ్లు ఉండాలి కానీ రైతు కళల్లో నీళ్లు ఉండకూదని నీళ్లు ఇచ్చాం. అనుక్షణం తపించి.. కేసీఆర్ ప్రాజెక్టులు కట్టారు. రైతుబంధు, రైతుబీమా పెట్టి తెలంగాణ రైతులను నంబర్ వన్ స్థానానికి తీసుకెళ్లిండు. దాని గురించి కూడా రేవంత్ చిల్లర మాటలు మాట్లాడిండు. బనకచర్ల విషయంలో అడ్డంగా దొరికిపోయిండు కాబట్టి.. కుర్తిలో పడ్డ ఎలుకలా కొట్టుకుంటున్నడు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు.



**నీ మనువడి మీద ఒట్టేసి చెప్పు.. ఆ ముగ్గురు మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయడం లేదా..? రేవంత్‌కు కేటీఆర్ సూటి ప్రశ్న**

తన సీఎం సీటుకు ఎసరు పెడుతారనే భయంతో ముగ్గురు మంత్రుల ఫోన్లను రేవంత్ రెడ్డి ట్యాప్ చేయిస్తున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ ముగ్గురు మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయడం లేదాని నీ మనువడి మీద ఒట్టేసి చెప్పే ధైర్యం ఉందా..? అని కేటీఆర్ నిలదీశారు. ఖమ్మం జిల్లాలో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. దమ్ముంటే, మగాడివి అయితే చెప్పు. నీ సీటుకు ఎవడు ఎసరు పెడుతాడో అని చెప్పి ఇవాళ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అదే విధంగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోన్లు నువ్వు ట్యాప్ చేయడం లేదా..? బయటకొచ్చి నేను వీళ్ల ఫోన్లు ట్యాప్ చేయట్లేదని నీ మనువడి మీద ఒట్టేసి చెప్తావా..? అని రేవంత్‌ను కేటీఆర్ నిలదీశారు. రాష్ట్రంలో వేలాది మంది ఫోన్లు ట్యాప్ చేస్తున్న మాట వాస్తవం కాదా..? లై డిటెక్టర్ ముందు కూర్చుని చెప్తావా..? మగాడివి అయితే రా. దమ్ముంటే బయటకొచ్చి ఒట్టేసి చెప్పు. చేసేది గలీజ్ పనులు.. మీదికెల్లి పెద్ద పెద్ద మాటలు. ఓ గల్లీ రౌడీలాగా ఢిల్లీకి పోయి సిల్లీ మాటలు మాట్లాడిన ముఖ్యమంత్రికి ఒక్కటే చెప్తున్నా.. ఇప్పటికి 50 సార్లు ఢిల్లీకి పోయావు.. 50 పైసలు అయినా వచ్చాయా..? ఢిల్లీకి పోవడం చీకట్లో మోదీ, అమిత్ షా కాళు పట్టుకోవడం. రాహుల్ గాంధీ ఏమో నిన్ను దేకట్లేదు. అపాయింట్‌మెంట్ ఇస్తలేడు అని కేటీఆర్ పేర్కొన్నారు. నేను సవాల్ స్వీకరిస్తున్నా.. చర్చకు రమ్మంటే పారిపోయావు. మళ్లీ నన్ను అంటడు పారిపోయానని. కానీ పారిపోయి ఢిల్లీలో దాక్కున్నది నువ్వు. సొంత ఛాలెంజ్‌ను కూడా స్వీకరించలేదు నువ్వు. ఎప్పుడంటే ఎప్పుడు.. ఎక్కడంటే ఎక్కడ చర్చకు రెడీ. హామీలు అమలు చేయలేవు.. ఆ దమ్ము లేదు. పనికిమాలిన వితండవాదాన్ని ప్రజలు పట్టించుకోకండి. నికృష్ట రాజకీయాన్ని తప్పకుండా నిలదీయాలి. రానున్న రోజుల్లో గల్లా పట్టి అడగాలి అని కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# పాలమూరు అంటే ఎందుకింత చిన్నచూపు?

-మొదటిపేజీ తరువాయి

ఇవ్వాల్సిన పరిహారం ఎందుకు ఇవ్వలేదు. వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్పిస్తామని చెప్పి కేసీఆర్ మాట తప్పారు. అలంపూర్, అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతాల్లో ఉన్న ఈ వర్గాలకు ఎందుకు న్యాయం చేయలేదు. కరీంనగర్ నుంచి పారిపోయి పాలమూరు వస్తే అండగా నిలబడ్డాం. పదేళ్ల పాలనలో ఈ ప్రాంతానికి సున్నం పెట్టింది మీరు కాదా? ఇప్పుడు దుఃఖం వస్తోందని కేసీఆర్ అంటున్నారు. మాదిగల పిల్లలకు వైద్య విద్య సీట్లు వస్తుంటే దుఃఖం వస్తోందా? పాలమూరు బిడ్డ 20 ఏళ్లు సీఎంగా ఉండాలని ఈ జిల్లా కంకణం కట్టుకున్నందుకు దుఃఖమొచ్చిందా? పాలమూరు వాసులు చేపలు పట్టుకోవాలి.. చెప్పులు కుట్టుకోవాలా? మీ పిల్లలు రాజ్యాలు ఏలాలా? పాలమూరు పచ్చగా మారుతుంటే ఎందుకంత విషం చిమ్ముతున్నావు? ఈ జిల్లా అంటే ఎందుకింత చిన్నచూపు? కేసీఆర్‌కి మద్దతిస్తున్న ఆ పార్టీ జిల్లా నేతలు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డికి సిగ్గుండాలి.

**2034 వరకు పాలమూరు బిడ్డే సీఎం**

భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలనలో పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తిచేయలేదు? కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్, జూరాల ప్రాజెక్టుల పరిస్థితి ఏమైంది? ఒక్క కాళేశ్వరం కోసం రూ.లక్ష కోట్లు ఖర్చు చేశారు. 2019లో కడితే.. 2023లో అది కూలింది. చిన్నగుడిసె వేసుకునేవాడు అయినా పదేళ్లు ఉండేట్టు నిర్మించుకుంటాడు. 2034 వరకు పదేళ్లపాటు పాలమూరు బిడ్డ సీఎంగా ఉంటాడు. కేసీఆర్.. ఈ విషయాన్ని డైరీలోనో.. నీ గుండెలపైనో రాసుకో. పాలమూరు నుంచే ప్రజా ప్రభుత్వాన్ని నడుపుతా. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసే బాధ్యత తీసుకుంటా. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత నాది. ఉమ్మడి జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు ఎన్ని వందలకోట్లు ఖర్చు అయినా.. ఈ ఏడాది డిసెంబర్ 9లోపు నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి భూమి సేకరిస్తాం. రానున్న రెండేళ్లలో ఆ ప్రాజెక్టులు పూర్తిచేయాలని నిర్ణయించాం" అని రేవంత్‌రెడ్డి అన్నారు.



**మా ప్రాజెక్టులను అడ్డుకోవద్దు.. చంద్రబాబుకు రేవంత్ విజ్ఞప్తి**

తెలంగాణలోని ప్రాజెక్టులను అడ్డుకోవద్దని ఏపీ సీఎం చంద్రబాబుకు రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. "చంద్రబాబూ.. మీరు విజ్ఞులు. మీరే కల్వకుర్తి మొదలుపెట్టారు. మీరు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు పాలమూరు–రంగారెడ్డి మొదలైంది. మీ కాలంలో మొదలుపెట్టిన ప్రాజెక్టులను అడ్డుకోవడం ఏం న్యాయం?చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నా. పాలమూరు–రంగారెడ్డి, నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను అడ్డుకోవద్దు. నాడు పాలమూరును మీరు దత్తత తీసుకున్నారు. చంద్రబాబూ.. మీరు బాధ్యతగా ఉండండి.. మమ్మల్ని బతకనీయండి. రాయలసీమ ఎత్తిపోతలను రద్దు చేయాలని కోరుతున్నా" అని సీఎం అన్నారు.

# ప్రైవేటు హాస్టల్స్ పై ఫోకస్.. ప్రభుత్వం హాస్టల్స్ సంగతేంటీ

**హైదరాబాద్ :** ప్రైవేట్ హాస్టళ్లలో పరిస్థితి, వాటిలో విద్యార్థులు, ముఖ్యంగా అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యల విషయంలో ఎప్పటి నుంచో చర్చ నడుస్తోంది. అయితే కొన్ని కార్పొరేట్ విద్యా సంస్థలకు చెందిన హాస్టళ్లలో విద్యార్థులు అత్యంత దయనీయమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నట్లు ప్రత్యక్షంగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన తెలంగాణ వుమన్ అండ్ చైల్డ్ కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద తనిఖీలు చేయడం వల్ల బట్టబయలయ్యాయి.తమ పిల్లలకు మెరుగైన విద్య అందించాలనే తపనతో లక్షల రుపాయాలు వెచ్చిస్తూ, సుదూర ప్రాంతాలకు చెందిన వారు సైతం కార్పొరేట్ విద్యా సంస్థలలో చేర్పిస్తున్నారు. కాని అందుకు తగిన విధంగా విద్యార్థులకు వసతులు కల్పించే విషయంలో యాజమాన్యాలు అనుసరిస్తున్న తీరు కల్లారా చూస్తే తప్ప తెలియదు. ప్రధానంగా ఈ విద్యా సంస్థల వైపు అధికారులు కన్నెత్తి చూడరు. లోపల ఏం జరుగుతుందో బయటికి తెలియకుండా జాగ్రత్త పడతారు. అవసరమైతే విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకునే విషయంలో వెనుకాడరనే విమర్శలున్నాయి. కనీసం తల్లిదండ్రులను కూడా లోపలికి అనుమతించకపోవడం. వారు ఏ పరిస్థితులలో హాస్టళ్లో ఉంటున్నారు. ఎలా, ఏం తింటున్నారు.. అనే విషయాలపై బయటికి ఎవరు చెప్పినా, వారిని మానసిక వేధించడం, పనిష్మెంట్ కింద సస్పెండ్ చేయడం లాంటి దుర్మార్గపు పోకడలను అనుసరిసరిస్తున్నట్లు కమిషన్ చైర్ పర్సన్ పరిశీలనలో బయటపడ్డాయి. కాని వారిపై చర్యలు తీసుకునే ధైర్యం గత ప్రభుత్వాలు చేయలేదు. ఈ ప్రభుత్వమైనా ఆ దిశలో అడుగులు వేయాలని కోరుకుంటున్నారు.అయితే ప్రైవేట్ హాస్టళ్లలో మాత్రమే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వ హాస్టళ్లను తనిఖీ చేయడం లేదని, అక్కడి పరిస్థితి, అక్కడ ఉన్న విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవాలనే ప్రశ్న ఉదయించడం సర్వసాధారణమే. కాని అందుకు ఆమె ధీటైన సమాధానం చెప్పారు. కేవలం ప్రైవేట్ సంస్థలు కాకుండా ప్రభుత్వ హాస్టళ్లు విజిట్ చేసిన సందర్భాలను గుర్తు చేస్తూ ఒక ఇంటర్వ్యూలో యాంకర్ అడిగిన ప్రశ్నకు జవాబిచ్చారు. అయితే వాటి పరిస్థితి లక్షలు పెట్టి చదివిస్తున్న హాస్టళ్లతో పోల్చడం సమంజసం కాదు. ప్రభుత్వ హాస్టళ్లలో పరిస్థితి అనుకున్న స్థాయిలో మెరుగ్గా లేకపోయినా, ప్రైవేట్ హాస్టళ్లలలో పరిస్థితి మరీ దయనీయంగా కనిపిస్తోంది.కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద విషయానికి వస్తే, ఒక ఉన్నతాశయంతో జెడ్పీటీసీగా ఎన్నికై రాజకీయాల్లోకి వచ్చిన ఆమె కాంగ్రెస్ పార్టీలో దశాబ్దాలుగా సేవలందిస్తు వస్తున్నారు. రాజకీయ ఉద్దండులు మాజీ మంత్రి ఎమ్మెస్సార్ శిష్యురాలిగా, దివంగత రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో మాట తప్పని, మడమ తిప్పని సిద్ధాంతాన్ని పునికిపుచ్చుకున్ననేరెళ్ల శారద వేసే ప్రతి అడుగుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు మంత్రులు బలమైన ప్రోత్సా హాన్ని అందిస్తున్నట్లు ఆమె ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. ముక్కుసూటిగా మాట్లాడే తత్వం, అందరికీ అర్థమయ్యే రీతిలో వివరించడంతో పాటు సమస్యలను ఆకలింపు చేసుకొని వాటి పరిష్కారానికి ఎంతదూరమైన వెళ్లేందుకు వెనుకాడని మనస్తత్వం వుమన్ కమిషన్ చైర్ పర్సన్ పదవిలో రాణించేందుకు దోహదపడింది.ఏ సమస్యనైనా చెప్పుకోలేక, లోలోపల కుమిలిపోతూ బాధ అనుభవిస్తున్న విద్యార్థినుల సమస్యలను పట్టించుకోవడం, తామున్నామన్న భరోసా కల్పించే విషయంలో ఒక బలమైన అడుగు పడిందని భావించవచ్చు. అయితే ఒకేసారి పూర్తిగా ప్రక్షాళన సాధ్యం కాకున్నా, అంచెలంచెలుగా మార్పుకు ఈ అడుగు శ్రీకారం కావాలని, ఇలాంటి ప్రయత్నానికి అందరి మద్దతు ఉంటేనే పరిస్థితులు మారుతాయని పరిశీలకులు విశ్వసిస్తున్నారు.




## యాదగిరిగుట్ట వరకు ఎంఎంటీఎస్ విస్తరణ



**హైదరాబాద్:** వరంగల్ విమానాశ్రయానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "తెలంగాణలో హైదరాబాద్ మినహా ఇతర పట్టణాల్లో విమానాశ్రయాలు లేవు. కేంద్రం ఎన్ని సార్లు అడిగినా గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కేంద్రం వేగంగా పూర్తి చేస్తోంది. కాజీపేట యూనిట్‌ను కోచ్, వ్యాగన్ల నుంచి ఇంజిన్ల తయారీ వరకు విస్తరిస్తున్నాం. బడ్జెట్ కూడా రూ.200 కోట్లతో ప్రారంభమై మరో రూ.200 కోట్లు పెరిగింది. కాజీపేట రైల్వే పరిశ్రమతో దాదాపు 3వేల ఉద్యోగాలు వస్తాయి. రాష్ట్రానికి అనేక కొత్త రైళ్లు మంజూరు అవుతున్నాయి. జోధ్‌పూర్, కచ్, అహ్మదాబాద్‌కు నేరుగా రైలు సర్వీసులు వస్తాయి. ఎంఎంటీఎస్‌ను యాదగిరిగుట్ట వరకు విస్తరించాలని నిర్ణయించాం. ఎంఎంటీఎస్ విస్తరణకు టెండర్లు పూర్తయ్యాయి" అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## రాష్ట్రంలోని హైడల్ ప్రాజెక్టులను పర్యవేక్షిస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

జరగాల్సి ఉందని చెప్పారు. నాగార్జునసాగర్ హైడ్రో పవర్‌ప్లాంట్‌ను భట్టి విక్రమార్క సందర్శించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. "ఏడాదిలో 2వేల మెగావాట్ల అధిక విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరుగుతోంది. అంచనాలకు మించి విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. హరిత విప్లవం కోసం కాంగ్రెస్ అనేక ప్రాజెక్టులు నిర్మించింది. ప్రపంచదేశాలకు పంట ఉత్పత్తులు ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ ఎదిగింది" అని భట్టి విక్రమార్క అన్నారు.

## క్రెడిట్ వార్ షురూ

-మొదటిపేజీ తరువాయి

మొదటి లిఫ్ట్ పంప్ హౌస్ నుంచి గోదావరి జలాలు ప్రవహించాయి. సాగర్ ఆయకట్టుకు నీటి విడుదల ఆలస్యం కావడంతో.. పంటలు ఎండకుండా గోదావరి జలాలను విడుదల చేసినందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు.ఇదంతా తమ కష్టమే అంటోంది బీఆర్ఎస్. గతంలో కేసీఆర్ ముందుచూపుతో గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తరలించి సస్యశ్యామలం చేయాలన్న సంకల్పంతో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు ఫలాలు రైతులకు అందడం సంతోషంగా ఉందన్నారు మాజీ మంత్రి హరీష్ రావు. సీతారామ ప్రాజెక్టు మోటార్లు ఆన్ చేసినట్టే, కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి మోటార్లు ఆన్ చేసి సాగు నీటి కోసం ఎదురుచూస్తున్న రైతాంగాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు హరీష్. ఈమేరకు ఆయన చీలో పోస్ట్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ నుంచి జలాల విడుదల క్రెడిట్ తమదేనంటూ చెప్పకనే చెప్పారు హరీష్.ఇక కొద్ది రోజుల ముందు కల్వకుర్తి ప్రాజెక్టు నీటిని విడుదల చేశారు. అప్పుడు కూడా ఇలాంటి ట్వీట్‌తోనే పొలిటికల్ హీట్ పెంచారు హరీష్. సాగునీరందక అవస్థపడుతున్న లక్షలాదిమంది రైతులతో తరలివచ్చి మోటార్లు ఆన్ చేస్తామంటేగాని ప్రభుత్వంలో చలనం రాలేదని, తాము ప్రశ్నించాకే.. కల్వకుర్తి ప్రాజెక్టు నీటిని విడుదల చేశారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అది తమ విజయమే అంటూ తమ ఖాతాలో వేసేసుకున్నారు హరీష్‌రావు. బొట్టుబొట్టులో రాజకీయంతో తెలంగాణ పాలిటిక్స్ వేడెక్కాయి.

## కిరిటీ డ్యాన్స్‌కు మంచి మార్కులు

**హైదరాబాద్ :** ప్రముఖ పారిశ్రామికవేత్త, కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్ధన్ రెడ్డి కథానాయకుడిగా పరిచయమైన సినిమా 'జూనియర్'. శ్రీ లీల హీరోయిన్. జెనీలియా కీలక పాత్ర చేశారు. కన్నడ స్టార్ రవిచంద్రన్, రావు రమేష్ తదితరులు నటించిన ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ అయింది'జూనియర్' ప్రీమియర్ షోస్ చూసిన జనాలు అందరూ చెప్పే మాటలో కామన్ పాయింట్ ఒక్కటే... కిరీటి డ్యాన్సులు. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ అంటే తనకు ఇష్టమని సినిమా విడుదలకు ముందు కిరీటి చెప్పారు. డ్యాన్సుల్లో తన ఫేవరెట్ హీరో స్టైల్ ఫాలో అయ్యారు కిరీటి. యాక్షన్ సీక్వెన్సులు కూడా బాగా చేశారని పేరు వచ్చింది. నటుడిగా, హీరోగా ఆయనకు మంచి డెబ్యూ అని టాక్ వచ్చిందికిరీటి రెడ్డి డ్యాన్సులకు మంచి మార్కులు పడ్డాయి కానీ సినిమాకు మాత్రం సూపర్ హిట్, యునానిమస్ పాజిటివ్ టాక్ రాలేదు. కమర్షియల్ టెంప్లేట్, రొటీన్ ఫార్ములా కథతో సాగే సినిమా అని ప్రీమియర్స్ చూసిన ఆడియన్స్ చెబుతున్నారు. 'జూనియర్' ఫస్టాఫ్ కమర్షియల్ అయితే సెకండాఫ్ అంతా ఎమోషనల్‌గా సాగిందట. ఎన్నో సినిమాల్లో చూసిన సన్నివేశాలు మళ్ళీ మళ్ళీ తెరపై వచ్చినట్టు ఉన్నాయని కొందరు విమర్శలు చేస్తున్నారు. విలన్ క్యారెక్టర్ వీక్ అని కూడా టాక్ వచ్చింది.రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ పాటల్లో 'వైరల్ వయ్యారి' కొన్నాళ్లు వినిపించడం గ్యారెంటీ. ఆల్రెడీ విడుదలైన లిరికల్ వీడియోలో స్టెప్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. కిరీటి, శ్రీ లీల పెయిర్ డ్యాన్స్ బాగా చేయడం కూడా కలిసి వచ్చింది. సినిమా చూసిన జనాలు కిరీటి గురించి మాట్లాడుతున్నారు తప్ప హిట్ అని మాత్రం అనడం లేదు. సోషల్ మీడియాలో టాక్ ఎలా ఉంది? ట్విట్టర్‌లో ఎవరెవరు ఎలా వేశారు? అనేది ఒక్కసారి చూడండి.

## వెలవెలబోతున్న సోషల్ మీడియా

## పాపం...రేవంత్

**హైదరాబాద్ :** మీ కష్టం పగోడికి కూడా రావద్దు సీఎం సార్.. ఎంత పాపం ఇదీ.. మరీ ఇంత ఘోరమా.. దేన్నైతే ఆయుధంగా మలిచి బీఆర్ఎస్ ను గద్దెదించాడో అదే ఆయుధంతో ఇప్పుడు బీఆర్ఎస్ కొడుతుంటే పాపం రేవంత్ రెడ్డి ఉక్కిరి బిక్కిరి అవుతున్నాడు.. తట్టుకోలేకపోతున్నాడు. వేదికలపై ఇదే చెప్పుకొని బాధపడుతున్నాడు. సాధారణంగా అధికారంలో ఉంటే కొండంత బలం ఉంటుంది. ఆ బలంతో ఏమైనా చేయవచ్చు. ఈ కారు రేసింగ్ లో కేటీఆర్ ను జైలుకు పంపే సదావకాశం వచ్చినా రేవంత్ ఆ ధైర్యం చేయలేదు. ఎందుకంటే దాని వల్ల నష్టమే తప్ప లాభం లేదని స్వయంగా జైలుకెళ్లి సీఎం అయిన రేవంత్ కు విషయం బాగా తెలుసు. సానుభూతితో కేటీఆర్ తన ప్రభుత్వానికి ఎసరు పెడుతాడని తెలుసు. అందుకే కేసీఆర్, కేటీఆర్ ల విషయంలో రేవంత్ రెడ్డి ధైర్యంగా ముందడుగు వేయడం లేదు.ఇక గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వ్యూహకర్త ఐడియాలజీతో సోషల్ మీడియా ద్వారా యుద్ధం చేసి గెలిచాడు రేవంత్ రెడ్డి. కేసీఆర్ ను గద్దెదింపడంలో ఇదే సోషల్ మీడియా కాంగ్రెస్ కు పాశుపతాస్త్రమైంది. ఎంతలా అంటే.. ఇన్ని సంక్షేమ పథకాలు పంచే బదులు ఓ 30 యూట్యూబ్ చానెల్స్ ను, సోషల్ మీడియాలను పెట్టుకుంటే మేం గెలిచే వాళ్లం అని స్వయంగా కేటీఆర్ అన్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.అందుకే ఓడిపోగానే కేసీఆర్ చేసిన మొదటి పని.. చిన్నా చితక జర్నలిస్టులందరినీ చేరదేరి వారితో సోషల్ మీడియా సైన్యాన్ని తయారు చేసి రేవంత్ రెడ్డి మీదకు వదిలారు. వారు తెలంగాణలో చీమ చిటుక్కుమన్నా.. రేవంత్ కు అంటగట్టి నానా యాగీ చేస్తున్నారు.ఎంత కంట్రోల్ చేద్దామన్నా ఇది రేవంత్ చేయి దాటిపోయింది. అప్పట్లో మహబూబ్ నగర్ లో రైతులపై అఘాయిత్యం కానీ.. హైడ్రా కూల్చివేతలు.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో బుల్డోజర్ తవ్వకాలు ఇలా మొత్తం రేవంత్ ఇమేజ్ ను జాతీయ స్థాయిలో డ్యామేజ్ చేయించడంలో కేటీఆర్ సక్సెస్ అయ్యారు.

# సంపాదకీయం

## మరో చారిత్రక పోరాటం అవశ్యం

ప్రపంచ తత్వవేత్త కారల్ మార్క్స్ 1867 క్యాపిటల్ గ్రంథంలో ఒక అంశాన్ని నొక్కి చెప్పారు. 'పెట్టుబడిదారుల, కార్మికుల మధ్య వర్గ పోరాటమంటే పని గంటల పోరాటమే' అన్నారు. ఎప్పుడో పద్దెనిమిదవ శతాబ్దకాలంలో చెప్పిన ఆయన మాటలు రెండు వందల సంవత్సరాలు దాటినా మననం చేసుకుంటున్నామంటే నేటికీ కార్మికవర్గాన్ని పెట్టుబడిదారి సమాజం ఎంతగా దోచుకుంటుందో అర్థం చేసుకోవచ్చు. దేశంలో మిత్రపక్షాల సహకారంతో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ కార్పొరేట్లకు మరింత ఊడిగం చేసేందుకు పావులు కదుపుతున్నది. కార్మిక చట్టాల స్థానంలో లేబర్‌కోడ్స్ తెచ్చి అమలు చేయజూస్తోంది. ఓవైపు దాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమిస్తున్న కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం పుండుమీద కారం చల్లింది. జూలై 5న పని గంటలు 8 నుండి 10కి పెంచుతూ జీఓ నెం.282ను విడుదల చేసింది. తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్-1988 పరిధిలోకి వచ్చే సంస్థల్లో పని దినానికి అనుమతించింది. బీజేపీ విధానాలకు తాము వ్యతిరేకమని నిత్యం మాట్లాడే కాంగ్రెస్ సర్కార్ రాష్ట్రంలో యాజమాన్యల లాభాల కోసం "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" పేరిట ఈ జీఓ తెచ్చింది. కార్మికుల శ్రమను దోచిపెట్టడంలో బీజేపీ, తమకు విధానపరంగా తేడా లేదని కాంగ్రెస్ నిరూపించింది. కేంద్రంలో 'బడా భారు' లేబర్ కోడ్‌లు తెస్తే రాష్ట్రంలో 'చోటా భారు' షాప్స్ యాక్ట్‌కు సవరణలు చేశారు. తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్-1988 పరిధిలోకి వచ్చే సంస్థల్లో రోజుకు పది గంటల పని దినం పెంచుతూ షాప్స్‌కు మినహాయింపు ఉంటుందని జీఓలో పేర్కొన్నారు. ఈ చట్టంలోని సెక్షన్ 16, 17లకు సవరణలు చేస్తూ వ్యాపార సంస్థల్లో, కార్యాలయాల్లోని ఉద్యోగులంతా ఇక నుండి రోజుకు పది గంటలు పనిచేయాలి, వారానికి 48 గంటలు మించరాదని నిబంధన పెట్టారు. అలాంటప్పుడు ఆరు రోజులు రోజు పది గంటలకు ఎందుకు పెంచారు? సమాధానం లేదు. వారానికి అరవై గంటలు పని చేయిస్తారు. మూడు నెలల్లో 144 గంటలకు మించరాదని పేర్కొన్నారు. రోజులో ఆరు గంటలు పని చేస్తే అరగంట మాత్రమే విశ్రాంతి ఉంటుందట. కార్మికులు యంత్రాల మాదిరి పనిచేయాలి. ఓవర్ టైమ్ వేతనాలతో రోజుకు పన్నెండు గంటలు పెంచుకోడానికి వారానికి 72 గంటలకు అవకాశం కల్పించారు. కేంద్రం లేబర్ కోడ్‌లో కూడా ఇదే చెప్పింది. ఇన్ఫోసిస్, ఐటి అధిపతులు ఇదే కోరారు. పక్క రాష్ట్రంలోని ప్రపంచ బ్యాంకు ప్రియమైన ముఖ్యమంత్రి అన్ని కంపెనీల్లో, ఫ్యాక్టరీల్లో పది గంటలు పనిదినానికై నిర్ణయం తీసుకున్నారు. గతంలో యుపి, మధ్యప్రదేశ్, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పన్నెండు గంటల పనిదినం ప్రవేశపెట్టారు. ఇటీవల కర్నాటక, తమిళనాడులో ఇదే ప్రయత్నం చేశారు. ఇదే కోవలో రాష్ట్రంలో పనిదినం పెంచింది. తర్వాత అన్ని కంపెనీలకు వర్తించే విధంగా తీసుకువస్తారు. రాష్ట్రంలో కార్మిక శాఖ లెక్కల ప్రకారం 7,79,223 ఎస్టాబ్లిష్‌మెంట్స్ ఈ జీఓ పరిధిలో ఉన్నాయి. ఇందులో సుమారు 24,66,360 మంది ఉపాధి పొందుతున్నారు. వీరికి షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ జీఓ నెం.116 (2007) ప్రకారం వేతనాలు నిర్ణయించారు. నేటికి కనీస వేతనం రూ.12,420లు మాత్రమే. 18 ఏండ్లు గడిచినా కనీస వేతనాలు సవరించలేదు. ప్రతి ఐదేండ్లకోసారి సవరించాలి. అందుకు ప్రభుత్వాలు సిద్ధపడలేదు. కానీ 365 రోజులు 24 గంటలు తెరిచి వ్యాపారం చేసుకోడానికి పది గంటల పాటు పని చేయించుకోడానికి ఆగమేఘాల మీద జీఓ ఇచ్చారు. ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు ఇంత కన్నా నిదర్శనం ఏముంటుంది? అధిక పనిగంటల వల్ల కార్మికులు, ఉద్యోగులు ఎంత నష్టపోతారు? వ్యాపారులు ఎంత లాభ పడతారో పరిశీలిద్దాం! ఉదా: కార్మిక శాఖ షాప్ ఎంప్లాయీస్‌కు ఇచ్చిన జీఓ 116 ప్రకారం సగటున రూ.13వేలు కనీస వేతనం ఉంది. రోజుకు పదిగంటల చొప్పున నెలకు 26 రోజులకు గాను 260 గంటలు పని చేస్తారు. 8 గంటల చొప్పున 208 గంటలే పని చేయాలి. 52 గంటలు ఓవర్‌టైమ్‌కు డబుల్ వేతనం లెక్కిస్తే చట్టం ప్రకారం మరో రూ.6,500లు ఇవ్వాలి. మొత్తం 25 లక్షల మందికి ఓవర్‌టైమ్ వేతనాలను లెక్కిస్తే నెలకు రూ.1,625 కోట్లు, ఏడాదికి రూ.19,500 కోట్లు రెండు గంటలు పని పెంచడం వల్ల కార్మికులు శ్రమదోపిడీకి గురవుతారు, యజమానులు లాభపడతారు. పెరిగిన ధరల ప్రకారం కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కార్మిక సంఘాలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం కనీస వేతనాలు పెంచకపోవడం వల్ల ఒక్క ఉద్యోగి నెలకు రూ.13వేలు ఇప్పటికే నష్టపోతున్నాడు. అవి లెక్కిస్తే 25 లక్షల మందికి ఏడాదికి మరో రూ.32,500 కోట్లు నష్టపోతున్నారు. ఇదంతా ఏడాది లెక్కనే. రాష్ట్రంలోని మొత్తం 73 షెడ్యూల్డ్ ఎంప్లారుమెంట్స్‌లో కోటి మందికి పైగా ఉన్నారు. వారందరికీ లెక్కిస్తే ఏడాదికి లక్షా 30 వేల కోట్ల రూపాయలు కార్మికులు దోపిడీకి గురవుతున్నారు. పెట్టుబడిదారి వర్గం ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి వేతనాలు పెంచనివ్వడం లేదు. ఏండ్ల తరబడి వేతన సవరణ కూడా లేదు. కార్మిక శాఖ ప్రతి పాదనలపై ముఖ్యమంత్రి మంత్రులతో కమిటీ వేసి వేతనాలు ఎలా తగ్గించాలా అని ఆలో చిస్తున్నారు. పని గంటలు పెంచడానికి మాత్రం కమిటీ వేయలేదు. చర్చ కూడా జరగలేదు. గుట్టుచప్పుడు కాకుండా జీవో జారీచేశారు. కార్మికుల శ్రమను దోచుకోవడం వల్ల పోగుపడిన పెట్టుబడి క్రమంగా గుత్త పెట్టుబడిగా మారింది. ప్రపంచీకరణ వల్ల విశ్వవ్యాప్తంగా ఫైనాన్స్ పెట్టుబడిగా విస్తరించింది. అది ఇప్పుడు దేశాల ఆర్థిక వ్యవస్థలనే అతలాకుతలం చేస్తున్నది. తన ఆటంకాలను తొలగించాలని ఒత్తిడి చేస్తున్నది. వాటిలో కీలకమైంది కార్మిక సంక్షేమ చట్టాల మార్పు లేదా రద్దు చేయడం. చారిత్రకంగా ఎన్నో పోరాటాలు, త్యాగాల వల్ల ఎనిమిది గంటల పనిదినం సాధ్యమైంది. ప్రపంచ చరిత్రలో మొదటిసారిగా 1810 రాబర్ట్ ఓవెన్‌లో 8 గంటల పనిదినం ఆలోచన రేకెత్తింది. 1817లోనే 8 గంటల పని, 8 గంటలు విశ్రాంతి, 8 గంటల వినోదం ఫార్ములా ముందుకు తెచ్చింది. ఇంగ్లాండ్‌లో కార్మికవర్గం పోరాడి 1847లో ఫ్యాక్టరీల చట్టం ద్వారా పది గంటలు చట్టబద్ధమైంది. 1866లో అంతర్జాతీయ వర్కింగ్ మెన్ అసోసియేషన్‌లో మార్క్స్ చొరవతో తీర్మానం చేసింది. 1886 అమెరికా చికాగో వీరుల త్యాగం తెలిసిందే. రష్యా విప్లవం తర్వాత ఎనిమిది గంటల పని అనేక దేశాలు సాధించుకున్నాయి. భారతదేశంలోనే 1862 హౌరా రైల్వే కార్మికుల సమ్మె 8 గంటల పని కోసం జరిగింది. 1919 ఐఎల్ఓ ఏర్పడ్డ తర్వాత అన్ని దేశాల్లో అమలు ప్రయత్నాలు ఊపందుకున్నాయి. ఐఎల్ఓ మొదటి కన్వెన్షన్‌లోనే 8 గంటల పనిదినం నిర్ణయమైంది. కానీ దీన్ని మోడీ ప్రభుత్వం ఉల్లంఘిస్తున్నది. రాష్ట్రంలోని కాంగ్రెస్ కూడా ఐఎల్ఓ కన్వెన్షన్ తీర్మానాన్ని ధిక్కరించి పెట్టుబడిదారులకు కార్మిక వర్గాన్ని తాకట్టు పెట్టి బానిసత్వంలోకి నెట్టివేస్తున్నది. ప్రధాని, ముఖ్యమంత్రి ఇద్దరు పెట్టుబడిదారుల కోసం ప్రపంచ పర్యటనలు చేస్తున్నారు. అక్కడి దేశాల పనిగంటలు పరిశీలించారా? అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, స్వీడన్, ఆస్ట్రేలియా, నెదర్లాండ్స్ లాంటి దేశాల్లో ఐదు రోజుల పని, రెండు రోజుల పాటు సెలవులిస్తున్నారు. వారానికి 30 గంటల నుండి నలభై గంటలలోపే అమలు చేస్తున్నారు అవసరాలకు సరిపడే వేతనాలు నిర్ణయిస్తున్నారు.కానీ మన దేశంలో పనిగంటలు పెంచుతూ చట్టాలు చేస్తున్నారు. బహుళజాతి కంపెనీలు మన దేశంలో చవకగా లభించే శ్రమశక్తి దోచుకోడానికి వస్తున్నాయి. సంపద మూటగట్టుకొని పోతున్నాయి. అందుకు పాలకవర్గాలు విధానాలను మార్పు చేసి ఏకపక్షంగా సహకరిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర కార్మికవ్యతిరేక నిర్ణయాల్ని దేశంలో వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు మాత్రమే ప్రతిఘటిస్తున్నాయి. పది కార్మిక సం ఘాలు ఒక్కటై జూలై 9న 25 కోట్ల మందితో సమ్మె చేశాయి. అయినప్పటికీ పాలక వర్గాల్లో మార్పురావడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో కార్మికవర్గమంతా ఒక్కతాటిపైకి రావాలి. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినం కోసం మరో చారిత్రక పోరాటానికి సిద్ధమవ్వాలి.

# స్వాతంత్ర్య సమరయోధుడు మంగళ్ పాండే





బ్రిటిష్ పాలన నుంచి విముక్తి కోసం అలనాడు జరిగిన పోరాటంలో ఎందరో ధీరులు ప్రాణాలర్పించారు. తెల్ల దొరలపై యుద్ధాన్ని ప్రకటించిన తొలి స్వాతంత్ర్య సమర యోధుడు మంగళ్ పాండే. ప్రాణాలకు లెక్కచేయక బ్రిటీష్ వారి మీద తుపాకీ ఎక్కు పెట్టిన ధైర్యవంతుడు.బ్రిటిష్ వారి పెత్తనానికి తలవొగ్గి వాళ్ళు చేస్తున్న అరాచకాలు, అవమానాలు మౌనంగా భరించిన భారతీయుల ఆలోచనలను స్వేచ్ఛా స్వాతంత్ర్యాల వైపు మళ్లించిన ఘనత నిజంగా మంగళ్ పాండేదే. బ్రిటిష్ రాజ్ నుండి దేశాన్ని విడిపించేందుకు తన ప్రాణాలను అర్పించిన స్వాతంత్ర్య సమర యోధుడుగా మంగళ్ పాండే భారత చరిత్రలో ప్రసిద్ధి చెందాడు. 1857 నాటి తిరుగు బాటులో ఆయన కీలక పాత్ర పోషించాడు. మూడు పదుల వయసుకు చేరకుండానే ఉరికంబం ఎక్కేందుకు ఏమాత్రం వెనకడుగు వేయని ధైర్యవంతుడు, తన త్యాగం దేశంలోని యువతను మేల్కొలుపు తుందని, విశ్వసించాడు. తన ఆత్మ త్యాగం మరిందరో వీరులకు స్ఫూర్తిని కలిగిస్తుందని, అలా స్ఫూర్తిని పొంది భరతమాత దాస్య విముక్తికి అంకితం అవుతారని, ఆ దిశగా యత్నం చేస్తారని భావించాడు. సుమారు రెండు శతాబ్దాలు మన దేశాన్ని పాలించిన శ్వేత జాతీయులపై తిరుగు బాటును ప్రకటించిన తొలి స్వాతంత్ర్య సమర యోధుడు మంగళ్ పాండే. మంగళ్ పాండే 1827 జూలై 19 న నేటి ఉత్తర ప్రదేశ్ నందు గల ఫైజాబాద్ జిల్లాలోని సుర్హపుర అను గ్రామంలో ఒక సాంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. 22 సంవత్సరాల వయసులో మంగళ్ పాండే తనకు తెలిసిన వ్యక్తి ద్వారా తాను సిపాయిగా చేరాడు. శిక్షణ అనంతరం పాండేని 34 బెంగాల్ రెజిమెంట్ లోని 6వ కంపెనీకి సిపాయిగా పంపించారు. సెలవులకు ఇళ్లకు వెళ్లి వచ్చిన సైనికుల ద్వారా బ్రిటీషు వారి దోపిడీలు, దేశమంతటా చెలరేగుతున్న స్వాతంత్ర్య ఉద్యమం గురించి వార్తలు అందుతుండేవి. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న స్థానిక పాలకులు సంఘటితంగా బ్రిటిషు వారిపై 1857 మే 31 న తిరుగుబాటు జరపాలని నిర్ణయించు కున్నారు. ఈ తిరుగు బాటుకు నాయకత్వం వహించిన వారిలో ఝాన్సీ రాణి లక్ష్మిబాయి, తాంతియా తోపె, బహుదూర్ షా తదితరులు ఉన్నారు. తుపాకీ తూటాల తయారీలో గోవు, పంది కొవ్వు వాడుతున్న విషయం సైనికులకు తెలిసి లోలోపల రగిలి పోయారు. గోమాంసం వాడకం గురించి తెలుసుకున్న మంగళ్ పాండే ఉడికి పోయి, తోటి సైనికులతో తిరుగు బాటుకు పథకం వేశాడు. ఈ విషయం బ్రిటిషు అధికారులు మార్చి 29 న గుర్తించారు. తమ తమ తుపాకీలను సిద్ధంగా ఉంచుకొని, కన్పించిన బ్రిటిషు అధికారినల్లా కాల్చి పారేయాలని తోటి సైనికులందర్నీ ఉత్తేజ పర్చాడు. ఈ లోగా అధికారి వాగ్ రావటం మంగళ పాండే అతని మీద తూటా పేల్చటం జరిగింది, కానీ అది గురితప్పి అతని గుర్రానికి తగిలింది. చేతి పిస్టల్ తో కాల్పులు జరిపాడు వాగ్. తప్పించుకున్న మంగళ్ పాండే తిరగబడి, తన తుపాకీ తో కొట్టబోయాడు. అప్పటికే చేరుకున్న శార్జంట్ హ్యూసన్ వచ్చి పాండే చేతిలోని తుపాకీని నెట్టి పారేశాడు. పాండేను అరెస్ట్ చేయమని అధికారులు ఆదేశించినా ఎవ్వరూ ముందుకు రాలేదు. తెల్లవారి చేతికి చిక్కటం ఇష్టం లేక, తన తుపాకీతో తానే కాల్చుకాగా, ఆ బుల్లెట్ గాయం చేసింది, కానీ ప్రాణం తీయలేదు. తర్వాత భయంతో అతన్ని బ్రిటిషు అధికారులు సమీపించి ఆస్పత్రికి తరలించారు. వారం రోజుల్లో కోలుకున్న మంగళ్ పాండే మీద రాజద్రోహం, తిరుగుబాటు నేరాలు మోపి కోర్టులో హాజరు పరిచారు. వీలైనంత త్వరగా విచారణ ముగించటం, ఉరిశిక్ష విధించటం ఆంగ్లేయ పాలకుల దుర్నీతికి పరాకాష్ఠ. అదే జరిగింది. విచారణలో మంగళ్ పాండే ధైర్యంగా ఇలా ప్రకటించాడు... "నేను చేసిన తిరుగుబాటు నా దేశం కోసం, నా ధర్మం కోసం చేశాను. ఇది నా స్వప్రేరణతో నా మాతృభూమి కోసం చేశాను, అంతే కానీ దీనికి మరెవ్వరినీ బాధ్యులని చేయొద్దు". విచారణ పూర్తిచేసి, ఏప్రిల్ 18న ఉరితీయాలని ఉత్తర్వులు జారీ చేశారు. అప్పటికే తిరుగుబాటు వార్త వ్యాపించి, అనేక రెజిమెంట్లలో చైతన్యం మొదలయ్యింది. మరో వైపు అనేక రాజ సంస్థానాలు, సంస్థానాల్లోని ప్రజలు తిరుగుబాటుకు ఏకమయ్యారు. భారత దేశమంతా ప్రథమ స్వతంత్ర్య సంగ్రామానికి తెర లేచింది. మంగళ్ పాండే ఉరి ప్రభావంతో సైనికుల్ని అణచి వేయటానికి ఏప్రిల్ 8 నే ఉరిశిక్షను అమలు చేశారు. మంగళ్ పాండే ప్రభావమున్న సైనిక కంపెనీని పూర్తిగా రద్దు చేశారు. 2005 లో మంగళ్ పాండే పై ఒక హిందీ సినిమా తీసారు. భారత ప్రభుత్వం మంగళ్ పాండే గౌరవార్థం, అక్టోబరు 5, 1984 న ఒక తపాళా దీని చిత్రకారుడు ఢిల్లీ కి చెందిన సి.ఆర్. ప్రకాశ్.బిళ్ళను విడుదల చేసింది. భారత దేశ స్వాతంత్ర్య పోరాటపు తొలిసారి తిరుగుబాటు బావుటా ఎగురవేసిన వీరునిగా, మంగళ్ పాండే... 1857 నాటి తిరుగు బాటుకు మూలమైన వాడు, బ్రిటీష్ సిపాయిగా పనిచేస్తూ బ్రిటీష్ పాలకుల మీద తిరుగు బాటు చేసిన సాహసిగా, తొలి స్వాతంత్ర్య సమర యోధుడిగా చిర కాలం గుర్తుండి పోతాడు.

## సమాజ సేవకు నూతనరూపం

# బ్యాంకుల జాతీయీకరణం

1969లో భారతదేశ ఆర్థిక చరిత్రలో ఒక ప్రధాన మలుపుగా నిలిచిన సంఘటన బ్యాంకుల జాతీయీకరణ.అదే ఏడాది జూలై 19న, ప్రధానమంత్రి ఇందిరా గాంధీ నాయకత్వంలో భారత ప్రభుత్వం తీసుకున్న బ్యాంకుల జాతీయీకరణ నిర్ణయం దేశ ఆర్థిక రంగాన్ని, ముఖ్యంగా బ్యాంకింగ్ వ్యవస్థను సమూలంగా మార్చేసింది. అప్పటి వరకు బ్యాంకింగ్ రంగం ఒక పరిమిత వర్గానికి మాత్రమే సేవలందించేది. ముఖ్యంగా పారిశ్రామిక వేత్తలు, పెద్ద రైతులు, పట్టణ వాణిజ్య వర్గాలకే ఇది అందుబాటులో ఉండేది. గ్రామీణ భారతం, వ్యవసాయ రంగం, చిన్న పరిశ్రమలు, పేద ప్రజలు బ్యాంకింగ్ వ్యవస్థకు దూరంగా ఉండిపోయారు. ఈ పరిస్థితిని మార్చాలని భావించిన ఇందిరా గాంధీ ప్రభుత్వం "బ్యాంకింగ్ ఆన్ ది డోర్ స్టెప్ ఆఫ్ ద పూర్" అనే ధ్యేయంతో బ్యాంకుల జాతీయీకరణ చర్యను చేపట్టింది. 1960వ దశకం భారతదేశానికి ఆర్థికంగా, రాజకీయంగా అనేక సవాళ్లను ఎదుర్కొన్న కాలం. స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు అధికారిక బ్యాంకింగ్ వ్యవస్థకు దూరంగా ఉన్నారు. ప్రైవేట్ బ్యాంకులు, ఎక్కువగా పారిశ్రామిక వర్గాల నియంత్రణలో ఉండి, ప్రధానంగా పెద్ద పరిశ్రమలు మరియు స్థాపిత వ్యాపారాల క్రెడిట్ అవసరాలను తీర్చడానికి మొగ్గు చూపాయి. వ్యవసాయం, చిన్న తరహా పరిశ్రమలు మరియు ఇతర ప్రాధాన్యత రంగాలను నిర్లక్ష్యం చేశాయి. ఇది రుణ పంపిణీలో గణనీయమైన అసమానతలకు దారితీసింది, సమ్మిళిత ఆర్థిక వృద్ధికి ఆటంకం కలిగించింది. అలాంటి పరిస్థితులలో...జాతీయీకరణ ద్వారా ప్రభుత్వం, బ్యాంకులలో డబ్బులను నిర్లక్ష్యం చేయబడిన రంగాలకు మళ్లించగలదని, తద్వారా సమతుల్య ప్రాంతీయ అభివృద్ధిని ప్రోత్సహించవచ్చని మరియు పేదరికాన్ని తగ్గించవచ్చని భావించారు. ప్రధానంగా నికర డిపాజిట్లు 50 కోట్లకు మించిన 14 ప్రైవేట్ షెడ్యూల్డ్ బ్యాంకులను జాతీయీకరించారు. వీటిలో అల్లాహాబాద్ బ్యాంక్, బాంక్ ఆఫ్ బరోడా, బాంక్ ఆఫ్ ఇండియా, బాంక్ ఆఫ్ మహారాష్ట్ర, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కేనరా బ్యాంక్, దేనా బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సిండికేట్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూకో బ్యాంక్ ఉన్నాయి. ఈ బ్యాంకులు దేశ డిపాజిట్లలో 85% వరకూ నిర్వహిస్తున్నట్లుగా ఉండటంతో వాటి జాతీయీకరణ ద్వారా ప్రభుత్వానికి అధిక ఆర్థిక నియంత్రణ కలిగింది. బ్యాంకింగ్ రంగాన్ని సామాజిక అభివృద్ధికి వినియోగించే దిశగా ఇది మలుపు తీసుకొచ్చింది.




బ్యాంకుల జాతీయీకరణ ద్వారా కొన్ని ప్రధాన లక్ష్యాలు చేరుకోవడం జరిగింది - వ్యవసాయ రంగానికి, చిన్న పరిశ్రమలకు, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు రుణాలందింపు పెరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంక్ శాఖల విస్తరణకు ఇది నాంది పలికింది. జాతీయీకరణ వల్ల ప్రధానంగా నాలుగు ప్రధాన మార్పులు చోటుచేసుకున్నాయి. ఒకటి... గ్రామీణ బ్యాంకింగ్ విస్తరణ. రెండోది...వ్యవసాయ, మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజులకు రుణాల లభ్యత. మూడోది ... ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు బ్యాంకుల మద్దతు. నాలుగోది ... మహిళలు, ఎస్సీ, ఎస్టీ, ఇతర బహిష్కృత వర్గాల ఆర్థిక చేర్పు. 1969 నాటికి దేశవ్యాప్తంగా 8,200 బ్యాంక్ శాఖలే ఉండగా, 1991 నాటికి వాటి సంఖ్య 60,000 దాటింది. ఇందులో 30,000కు పైగా గ్రామీణ శాఖలు. వ్యవసాయరంగానికి బ్యాంకులు ఇచ్చిన రుణాల శాతం 1969లో 2.2% ఉండగా, 1980 నాటికి 15.8%కి పెరగడం గమనార్హం. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన వర్గాలు మొదటిసారిగా అధికారిక ఆర్థిక వ్యవస్థకు చేరువయ్యాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నిరుద్యోగ భృతి, రైతు రుణ మాఫీ, విద్యా రుణాలు మొదలైనవి బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా అమలవుతూ వచ్చాయి. ఇక ఇందిరా గాంధీ పాలనకు ఇది రాజకీయంగా పెద్ద బలాన్ని ఇచ్చింది. బ్యాంకుల జాతీయీకరణ పేద ప్రజల్లో మద్దతును పెంచడంతో పాటు, ఆమెను సామాజిక న్యాయమూర్తిగా ప్రజల్లో ప్రతిష్ఠించేందుకు దోహద పడింది. అయితే 1970లో సుప్రీంకోర్టు ఈ ఆర్డినెన్స్‌ను కొంతవరకూ చట్టవిరుద్ధంగా ప్రకటించడంతో, ప్రభుత్వం చట్ట సవరణ చేసి తిరిగి జాతీయీకరణను అమలు చేసింది. దీనికితోడు 1980లో మరోసారి ఆరు ప్రైవేట్ బ్యాంకులను జాతీయీకరించడం జరిగింది. వీటితో కలిపి ప్రభుత్వ యాజమాన్యం లోని షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకుల సంఖ్య 20కి చేరింది. అయితే జాతీయీకరణ తరువాత కూడా సమస్యలు లేవని చెప్పలేం. బ్యాంకుల్లో రాజకీయ దుర్వినియోగం, సంక్షేమ పథకాల పేరిట నష్టరుణాల మాఫీ, నిర్వాసిత ఆస్తుల శాతం పెరగడం, ప్రభుత్వ నియామకాల వల్ల పరిపాలనలో నైపుణ్యాల కొరత వంటి అంశాలు వ్యాపించాయి. అయినా ఇవన్నీ కలిపి చూసినపుడు, జాతీయీకరణ ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు ఒక సుదీర్ఘ, సామాజిక ధోరణిలో దిక్సూచి చూపడం జరిగింది. దేశంలో సగానికి పైగా జనాభా బ్యాంకింగ్ సేవలకు మించి ఉండే స్థితిలో ఉన్నది ఈ విధానానికే ఫలితం. 1991 ఆర్థిక సంస్కరణల అనంతరం ప్రైవేట్ బ్యాంకులకు తిరిగి ప్రవేశం లభించినా, జాతీయీకరణ ద్వారా ఏర్పాటైన బ్యాంకింగ్ మౌలిక సదుపాయాలు, సామాజిక దృక్కోణం భారత ఆర్థిక వ్యవస్థను స్థిరంగా నిలిపాయి. నేటి ఆర్థిక చర్చల్లో బ్యాంకుల విలీనాలు, సంస్థాగత పునఃనిర్మాణం, డిజిటల్ బ్యాంకింగ్ వంటి అంశాలు ముందుకు వస్తున్నా %-% వాటికి బీజం వేసింది 1969లో తీసుకున్న బ్యాంకుల జాతీయీకరణే. ఇది కేవలం పాలనా నిర్ణయం కాదు, దేశ ఆర్థిక ప్రణాళికలో ఒక మైలురాయిగా నిలిచింది. పేదల ఆర్థిక చేర్పును, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకున్న విధానాల మొదటి మెట్టు ఇదే. ఇలాంటి చర్యల ద్వారానే సమతా, సమగ్ర అభివృద్ధికి దారులు వెలుస్తాయి.

# నిధుల దుర్వినియోగంపై విచారణ జరపండి



**బెల్లంపల్లి,జూలై18(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లాలో క్రికెట్ అభివృద్ధి కోసం వచ్చిన నిధులను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ వేసవి శిబిరం కోసం వచ్చిన నిధులను కూడా దుర్వినియోగం చేశారని మంచిర్యాల పోలీస్ డిప్యూటీ కమిషనర్ కు మంచిర్యాల జిల్లా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఫిర్యాదు చేసింది.హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ జిల్లాలో క్రికెట్ అభివృద్ధి కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని క్రీడాకారులకు క్రీడా సామాగ్రి కానీ,వారికి శిక్షణ కార్యక్రమాలు కానీ జరపడం లేదని,నిధులను వారి స్వలాభం కోసం వాడుకుంటున్నారని అసోసియేషన్ సభ్యులు ఫిర్యాదు చేశారు.నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపి దోషులపై తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన వారిలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు పైడిమల్ల నర్సింగ్,జిల్లా కోఆర్డినేటర్ అల్లం వెంకటేశ్వర్లు,కోచ్ లు జాడి శేఖర్, అల్లం గౌతం సభ్యులు మదేరాజేష్,హరీష్, తదితరులు ఉన్నారు.

## రోడ్డు భద్రత నియమాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే అవగాహన




**నిజాంపేట,జులై18(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని గ్రామస్తులకు పాటల ద్వారా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు.అలాగే యువత గంజాయి డ్రగ్స్ కు బానిస కావద్దన్నారు.గ్రామంలో గ్రామస్తులందరూ పరిసరాల పరిశుభ్రత,పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాకారులు టీమ్,కోఆర్డినేటర్ శివొల్ల,కృష్ణ,ఆస.రామారావు,బిట్ల ఎల్లయ్య కమ్మరి నర్సయ్య సిద్ధులు తుమ్మల ఎల్లయ్య సందుర్ల శేఖర్ టెక్మాల్.విజయలక్ష్మి మాధవి బండారు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి పట్టణంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆకస్మికంగా పర్యటన



**కామారెడ్డి,జూలై 18(సూర్యరేఖ)** కామారెడ్డి పట్టణంలో అమృత్ పథకంలో భాగంగా నిర్మాణం చేయబడుతున్న పైపు లైన్ పనులను కళాభారతి వద్ద సంబంధిత పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,మున్సిపల్ కమిషనర్,మెగా సంస్థ వారితో కలిసి పర్యవేక్షించి పనులను వేగవంతంగా చేయవలసినదిగా ఆదేశించినారు.నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలకు నీటి లైన్ ను ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించినారు.అనంతరం కొత్త బస్టాండ్ వద్ద గల డ్రైనేజీ పూడిక తీయు కార్యక్రమాన్ని పరిశీలించి కూడికనుండి తీసిన వ్యర్ధాన్ని వెంటనే అక్కడి నుండి తొలగించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించినారు.అనంతరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను పరిశీలించి అక్కడ సిబ్బంది హాజరు, విద్యార్థుల హాజరు పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించిన అనంతరం మొక్కలు నాటారు.ఇట్టి కార్యక్రమంలో డీఈవో,ఎంఈఓ మున్సిపల్ కమిషనర్, తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం





మందుముల పరమేశ్వర్‌రెడ్డి

**ఉప్పల్,జూలై18 (సూర్యరేఖ)** సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు.ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చిలుక శైలజ రూ.60 వేలు,శివరాత్రి నరేష్ రూ.47 వేలు పూజల ప్రతాప్ రూ.60 వేలు ముదిగొండ సుభద్ర రూ.60 వేలు కే.వెంకటేష్ రూ.55 వేలు,ఎం.వి ముత్తు రూ.60 వేలు,పింకీ దేవి,రూ.39 వేలు తిరుపతి రాధిక రూ.36 వేలు కే.అప్పారావు రూ.60 వేలు,చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు జి. విజయకుమార్ ఈగ. ఆంజనేయులు ముదిరాజ్, కొంపల్లి బాలరాజ్,ఆకిటి ఆగంరెడ్డి తుమ్మల దేవిరెడ్డి, విట్టల్ నాయక్ లూకాస్,గరిక సుధాకర్, అశోక్,భాస్కర్ రెడ్డి,సంతోష్ రెడ్డి, మహేష్ యాదవ్ లింగం రాజన్న బోడిగా మల్లేష్,ప్రశాంత్, మోహన్,ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పించిన

సరస్వతీ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థినులు..



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై18 (సూర్యరేఖ)** ఆషాడ మాస బోనాలను పురస్కరించుకుని జియాగూడ డివిజన్ యందలి సరస్వతీ విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో బోనాల పర్వదినాలను పురష్కరించుకుని పాఠశాల డైరెక్టర్,కరస్పాండెంట్ బాల్ రాజ్ కావులే ఆదేశాలతో పాఠశాల ఇన్చార్జ్ కే.మహేశ్వరీ పర్యవేక్షణలో విద్యార్థినులు బోనాలు నేత్తి ఏత్తుకుని నిర్వహించిన బోనాల వేడుకల్లో ప్రిన్సిపల్ సేనేత్ర కావేలే అడుగు జాడల్లో అగడులో అడుగేస్తూ మహంకాళీ వీధిలో గల మహిమాన్విత మహంకాళీ ఆలయంలో భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనాలను సమర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్,కరస్పాండెంట్ బాల్ రాజ్ కావులే,లు మాట్లాడుతూ...అమ్మవారి చల్లని చూపుతో తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో సస్యశ్యామలంగా ఉండాలని వేడుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సునీల్,శ్వేతా తోరేన్,సుశాంత్ తోరేన్,తదితర సిబ్బంది,విద్యార్థులు,తదితరులు పాల్గోన్నారు.

## చిన్నారులలో విద్యతో పాటు వ్యక్తిత్వంపై ఆసక్తి చూపేందుకు క్రేజీ హ్యాట్ డే...

బీరప్పగారిగాలయ్య



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 18(సూర్యరేఖ)** జియాగూడ ప్రాంతంలోని లక్ష్మీనర్సిమ్మనగర్ ప్రాంతంలోని విఘేశ్వరా పాఠశాలక్రీడా మైదానంలో ప్రిన్సిపల్ జయశ్రీ ఆధ్వర్యంలొ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయిని ప్రియాంక పర్యవేక్షణలో నర్సరీ టూ యూ కేజీ చిన్నారులచే క్రేజీ హ్యాట్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్,ట్రాస్మా రాష్ట్ర ప్రతినిధి బీరప్పగారి గాలయ్య హాజరై మాట్లాడుతూ...చిన్నారులలో విద్యతో పాటు వ్యక్తిత్వంపై ఆసక్తి చూపేందుకు క్రేజీ హ్యాట్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు సంజు,ఆఫ్సా,హారిక రెడ్డి, ఆశియా నైలా,హేమ,లావణ్య,తదితరులు పాల్గోన్నారు.

## శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ తల్లి దేవాలయంలో ఘనంగా ప్రారంభమైన ఆషాడ మాస బోనాల ఉత్సవాలు..



**ఉప్పల్,జూలై 18 (సూర్యరేఖ)** రామంతపూర్ ప్రధాన రహదారిపై చెరువు కట్టపై వెలసిన శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మతల్లి దేవాలయంలో ఆషాఢ మాస బోనాల సందర్భంగా శుక్రవారం నుండి ఆదివారం వరకు మూడు రోజుల పాటు పండుగను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బండారు వెంకట్రావు తెలిపారు.శుక్రవారం అమ్మవారు శాకాంబరీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం ఉదయం 6 గంటలకు అమ్మవారి మూల మంత్ర హెూమం మధ్యాహ్నం 1 గంటకు సామూహిక భోజన కార్యక్రమం ఆదివారం బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి విశేష అలంకారంతో ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయని తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో హాజరై,తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని దేవాలయ కమిటీ చైర్మన్ బండారు వెంకట్రావు సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# గణపతి విగ్రహ తయారీదారులతో భాగ్యనగర్ ఉత్సవ్ సమితి ప్రతినిధుల సమావేశం





**ఉప్పల్,జూలై18(సూర్యరేఖ)** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ్ సమితి ఆధ్వర్యంలో గణపతి విగ్రహ తయారీ దారుల సమావేశానికి ముఖ్యఅతిధిగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ్ సమితి రాష్ట్ర కార్యదర్శి శశిధర్,సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో గణపతి విగ్రహ తయారీదారుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఎలాంటి సమస్యలు తలెత్తిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి దృష్టికి తీసుకురావాలని వారు కోరారు.అధికారుల నుంచి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వారితో మాట్లాడి పరిష్కరిస్తామని,రోడ్లపై విగ్రహాల తయారీ అమ్మకాలు చేయకూడదని ప్రజలకు ఇబ్బందిక రంగా ఉండకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందన్న సూచించారు. ఈ సమావేశంలో ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిందర్ సమితి ప్రతినిధులు గొనె శ్రీకాంత్, ఇంద్రాల రమేశ్,వెంకన్న,దేవేందర్ రెడ్డి,నామ కార్తిక్, శివ రాంరాజ్ యాదవ్ అఖిలేష్ గౌడ్,విగ్రహ తయారీ దారులు సీతమ్మ శ్రీనివాస్ గుప్తా బలిరాం రాందాస్ దేవ్,తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్లో వంద పడకల ఆసుపత్రి,ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించాలి





దిశా కమిటీ సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,జూలై18 (సూర్యరేఖ)** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ మనూ చౌదరి అధ్యక్షతన జరిగిన దిశ కమిటీ మీటింగ్ లో దిశ కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ సహచర ఎమ్మెల్యేలతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భగా ఉప్పల్ నియోజకవర్గంలోని నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని,100 పడకల ఆసుపత్రి,గవర్నమెంట్ డిగ్రీ కళాశాలకి స్థలం, మధ్యాహ్న భోజన పథకంలో పనిచేసే వారికి వెంటనే బిల్లులు చెల్లించాలని కోరారు.వేరే స్కూల్ పేర్లు పెడుతూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్న వారి పర్మిషన్ రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. డబుల్ బెడ్ రూంలో లిఫ్ట్ లు పనిచేయడం లేదని ప్రభుత్వ అధికారులను బెదిరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ బోనాల పండుగ సంబరాలు







**నిజాంపేట,జూలై18(సూర్యరేఖ)** మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవా రం తెలంగాణ బోనాల పండుగ సంబరాలు నిర్వహించామని ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు మహేందర్ అన్నారు.ఈ సంబరాలలో విద్యార్థులు పోతరాజుల వేషధారణ విన్యాసాలు నృత్య ప్రదర్శ నలు పలువురుని ఆకట్టుకున్నాయి.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఆషాడ మాసంలో తెలంగాణ ప్రజలు గ్రామ దేవతలకు బోనాలను సమర్పించడం ఆనవాయితీ గా వస్తుందన్నారు.ఈ బోనాల పండుగ ప్రాముఖ్య తను కనులకు కనిపించేటట్టుగా విద్యార్థినీ విద్యా ర్థులు వారి ప్రతిభను కనబరిచారన్నారు. విద్యార్థు లకు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్ర మాలు ఎంతో దోహదపడతాయన్నారు.ఆ అమ్మవా రి కృపతో తెలంగాణ ప్రజలందరూ సుఖసంతో షాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్ దేవయ్య,వెంకటస్వామి రోజా, శిరీష శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.


## బాధితునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన ఎమ్మెల్యే

**నిజాంపేట,జూలై18(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ షరీఫ్ కు 28500 సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు కాగా శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చేతుల మీదుగా చెక్కును అందించారు.సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంగా మారిందన్నారు.నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,నాగరాజు,ఉన్నారు.



## వధువు వివాహానికి పుస్తె మట్టెల వితరణ..

ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ మోహన్ నాయక్



**నిజాంపేట,జూలై18(సూర్యరేఖ)** మండలం బచ్చు రాజుపల్లి గ్రామానికి చెందిన గాజులపల్లి కమల కీ"శే "దేవయ్య కుమార్తె సుమలత వివాహానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ హాజరై వధువుకు పుస్తే మట్టెలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు రామచందర్ నాయక్, చింతలస్వామి చింతల నరేష్,ప్రసన్న కుమార్,భాను, నరేందర్ నరేష్ విరాట్ శ్రీను రాజు బాలకృష్ణ,తారా సింగ్,తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం



**నిజాంపేట,జూలై18(సూర్యరేఖ)** మండల పరిధిలోని వెంకటాపూర్ కె గ్రామంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి ప్రేమ, ఏఎన్ఎం,అంగన్వాడీ టీచర్,ఆశావర్కర్,గ్రామ పంచాయతీ సిబ్బంది కలిసి గ్రామంలో ఇంటి ఇంటికి తిరుగుతూ నీటి తొట్టిలలో దోమల లార్వాలు ఉన్నట్లయితే తొట్టిలలో ఉన్నటువంటి నీటిని తొలగించామన్నారు.వర్షకాలం కావడం వల్ల ఇంటి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని,సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు సూచించామన్నారు.

## తెలంగాణ హిందూ యువ సేన వ్యవస్థాపకుడు అధ్యక్షుడు దయానంద్ ఆధ్వర్యంలో 21న పలహార బండ్లకై స్వాగత వేదిక..



**నాంపల్లి,హైద్రాబాద్, జూలై18 (సూర్యరేఖ)** ఆషాఢ మాస బోనాలను పురస్కరించుకుని తెలంగా ణ సంస్కృతి సంప్రదా యాలను ప్రతిబింబించే విధంగా శ్రీదర్బార్ మైస మ్మ మహంకాళి అమ్మవార్ల ఉమ్మడి బోనాల ఉత్సవ వేడుకల జాతర ముగింపు రోజు 21వ తేదీ సోమవా రం తొట్టెల,వివిధ ప్రాంతా ల నుండి తరలివచ్చే పలహార బండ్లకు స్వాగ తం పలికేందుకు కార్వాన్ యందలి శ్రీరామ హార్డ్వేర్ షాప్ వద్ద తెలంగాణ హిందూ యువసేన కార్వాన్ నిర్వహణలో తెలంగాణ హిందూ యువసేన ఆధ్వర్యంలో స్వాగత వేదిక ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలంగాణ హిందూ యువ సేన వ్యవస్థాపకుడు అధ్యక్షుడు ఉత్తరాపల్లి దయానంద్ తెలిపారు.ఈ సందర్భం గా దయానంద్ మాట్లాడుతూ...శ్రీశ్రీ దర్బార్ మైసమ్మ తల్లి ఆశీర్వాదం పొందడానికి,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నాయకులకు హృదయపూర్వ కంగా ఆహ్వానిస్తున్నామని అన్నారు

## ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు




**ఉప్పల్,జూలై18(సూర్యరేఖ)** ఉప్పల్ జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ కమిషనర్ గోధుమల రాజును శుక్రవారం ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి,వేముల సంతోష్ రెడ్డి, అన్య బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# గణపతి విగ్రహా తయారీదారులతో భాగ్యనగర్ ఉత్సవ్ సమితి ప్రతినిధుల సమావేశం





**ఉప్పల్,జూలై18(సూర్యరేఖ)** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ్ సమితి ఆధ్వర్యంలో గణపతి విగ్రహ తయారీ దారుల సమావేశానికి ముఖ్యఅతిధిగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ్ సమితి రాష్ట్ర కార్యదర్శి శశిధర్,సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో గణపతి విగ్రహ తయారీదారుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఎలాంటి సమస్యలు తలెత్తిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి దృష్టికి తీసుకురావాలని వారు కోరారు.అధికారుల నుంచి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వారితో మాట్లాడి పరిష్కరిస్తామని,రోడ్లపై విగ్రహాల తయారీ అమ్మకాలు చేయకూడదని ప్రజలకు ఇబ్బందికరం గా ఉండకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందన్న సూచించారు. ఈ సమావేశంలో ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిందర్ సమితి ప్రతినిధులు గౌనె శ్రీకాంత్, ఇంద్రాల రమేశ్,వెంకన్న,దేవేందర్ రెడ్డి,నామ కార్తిక్, శివ,రాంరాజ్ యాదవ్,అఖిలేష్ గౌడ్ విగ్రహ తయారీ దారులు సీతమ్మ,శ్రీనివాస్ గుప్తా, బలిరాం రాందాస్, దేవ్,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సుభాష్ నగర్ కాలనీవాసులు





మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పరా సాయికిరణ్ గౌడ్

**ఉప్పల్,జూలై 18(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ లోని సుభాష్ నగర్ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి నూతన పైపు లైన్ల నిర్మాణానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వరెడ్డి సహకారంతో రూ.3.15 కోట్ల నిధులు మంజూర య్యాయి.నిధులు మంజూరైన సందర్భంగా మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో సుభాష్ నగర్ కాలనీవాసులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలా భిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు.ఈ సంద ర్భంగా కప్పర సాయికిరణ్ గౌడ్ మాట్లాడుతూ. ఎన్నో సంవత్సరాలుగా సుభాష్ నగర్ అభివృద్ధికి నోచుకోవడం లేదని డ్రైనేజీ సమస్య తీవ్రతరమై ప్రజలు అనునిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లిన వెంటనే జలమండలి ఎండి అశోక్ రెడ్డితో మాట్లాడి సుభాష్ నగర్ కు డ్రైనేజీ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించిన పరమేశ్వ ర్ రెడ్డికి కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతురి రాజుగౌడ్ కోయగూర బాలరాజ్ మక్తలా బాలరాజ్ పర్వతాలు మధుసూదన్ రెడ్డి,సురేష్, జోష్ ఫసియుద్దీన్ మనోహర్,శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్ ఉపేందర్ రెడ్డి,సమీర్,సోనీ,కాంగ్రెస్ నాయకులు కార్య కర్తలు కాలనీ వాసులు,మహిళలు పాల్గొన్నారు.

# మంత్రుల చేతులమీదుగా కార్వాన్ ధర్బార్ మైసమ్మతో పాటు 5గుడులలో అమ్మవార్లకు పట్టు వస్త్రాలు అందజేసి,ఒడిబియ్యం సమర్పణ



మిత్ర కృష్ణ





**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 18 (సూర్యరేఖ)** ఆషాఢ మాస బోనాలను పురస్కరించుకుని తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలను ప్రతిబింబించే విదం గా మిత్ర అసోసియేట్స్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మడి రాష్ట్ర ఎస్సి సేల్ మాజీ చైర్మన్ ఆయిందాల కృష్ణ (మిత్రకృష్ణ) సౌజన్యంతో యువ నాయకులు మిత్ర అభిషేక్ పర్యవేక్షణలో కార్వాన్ కేసరిహనున్ మందిరం సర్కిల్ నుండి భారీ జనసందోహంతో డప్పువాయిద్యాలతో కార్వాన్ ధర్బార్ మైసమ్మ అమ్మవారితో పటు మరో 5 ఆలయాలలోని అమ్మవార్లకు పట్టు వస్త్రాలను అందజేసి ఒడిబియ్యం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధులుగా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,ఎస్సీ,ఎస్టీ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,కార్మిక ఉపాధి శిక్షణ,ఫ్యాక్టరీలు, గనులశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి,చేవెళ్ళ శాసనసభ్యుడు కాలే యాదయ్య,పరమేశ్వరి సింగ్ లోధ్ లు పాల్గొనగా మిత్ర కృష్ణ సాదరంగా ఆహ్వానించి సత్కరించారు. అతిధుల చేతులమీదుగా పలు ఆలయాలలో అమ్మవార్లకు పట్టువస్త్రాలు ఒడిబియ్యం సమర్పిం చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఫిరోజ్ ఖాన్ రాజు ఉస్తాద్,అరుణ్ కుమార్,రాజు ముదిరాజ్ ఉమేష్,కార్వాన్,నాంపల్లి నియోజకవర్గాల నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.ఈ సందర్భంగా పలువురు నాయకులను ఘనంగా సన్మానించారు.

# వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్మోహన్

**కామారెడ్డి,జూలై18(సూర్యరేఖ)** పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఆకుపచ్చ తెలంగాణ సాధనలో భాగంగా,అటవీశాఖ అధికారులు లింగంపేట్ బీట్ పరిధిలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు పర్యావరణ సంరక్షణ ప్రాధాన్యతను వివరించారు. ఆయన మాట్లాడుతూ. "పచ్చదనం పెంచడం అనేది ఈ తరం బాధ్యత మాత్రమే కాదు,భవిష్యత్ తరాల భద్రతకు మనం వేసే బోన్సాయి.ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కనీసం ఒక్కో మొక్క నాటి దాన్ని సంరక్షిస్తేనే వాతావరణ మార్పులను ఎదురుకోవచ్చు అని తెలిపారు.అటవీ శాఖ అధికారులు చేపట్టిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామస్తులు, విద్యార్థులు,స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు. మొక్కలు నాటడం అనంతరం



వాతావరణ మార్పుల ప్రభావం,చెట్ల ప్రాముఖ్యత పై అవగాహన సదస్సు కూడా నిర్వహించారు.

## బంగారు పోచమ్మ దేవాలయానికి కుర్చీలు, టేబుళ్ల బహూకరణ..



**రాజేంద్రనగర్,జులై18(సూర్యరేఖ)** అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని జయంతి ఉత్సవాల వ్యవస్థాపకులు పోయిల జీవన్ దాస్,ఆలయ కమిటీ అధ్యక్షులు గోల్కొండ రాజుకుమార్,ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యంలు అన్నారు.శ్రీశ్రీశ్రీ బంగారు పోచమ్మ దేవాలయం ప్రేమావతి పేట్ గ్రామంలో రాజేంద్రనగర్ కు చెందిన మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ కోశాధికారి శ్రీమంగలారం శ్రీనివాస్ అమ్మవారి ఆలయంకు 10 కుర్చీలు,2టేబుల్స్ బహూకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అమ్మవారి కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఆలయ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయం కార్యవర్గం సభ్యులు లేవిరాజ్,ఎడ్లకాడి చంద్రశేకర్,గోల్కొండ ఉపేందర్ బీఆర్. సుమన్,కవ్వగూడెం గౌతమ్ జనార్దన్ గోల్కొండ నాని,గడ్డం సత్తయ్యలకు కుర్చీలు,టేబుల్స్ అందజేశారు.

## అత్తాపూర్ జెడ్పీహెచ్ఎస్ లో ఆరవ తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం..

స్వాగతించిన ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీలత



**రాజేంద్రనగర్,జులై18(సూర్యరేఖ)** అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వెరిజాన్ డాటా సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ హైటెక్ సిటీ మైండ్ స్పేస్ వారి సహకారంతో సీఆర్ఎస్ ఫండ్ తో సైన్స్ టెక్నాలజీ ఇంజనీరింగ్ మ్యాథమెటిక్స్ ల్యాబ్ లో ఆరవ తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యయురాలు శ్రీలత అధ్యక్షత వహించి వేరిజాన్ డాటా సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారాన్ని స్వాగతించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీలత మాట్లాడుతూ. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని,విద్యార్థుల భవిష్యత్తు కు ఉపయోగపడే పరికరాలను అందించాలని కోరారు. అనంతరం ఆరో తరగతి విద్యార్థులకు ఒక స్కూల్ బ్యాగ్ తో పాటు వారికి సరిపోయిన స్టేషనరీ మొత్తాన్ని విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వెరీజాన్ సర్వీసెస్ ప్రతినిధులు పంకజ్ సింగ్, వెంకట రఘురామ్ సంతోష్,విశ్వనాథ్,సందీప్,డానిష్ లతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు సాయిప్రసాద్ రావు,రోజా రాణి,శ్రీనివాస సాగర్ సురేష్ హాసిని తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి..

పాక జ్ఞానేశ్వరి



**కామారెడ్డి,జూలై18 (సూర్యరేఖ)** మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ అన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే కుటుంబాలతో పాటు రాష్ట్రం దేశం కూడా అభివృ ద్ధి చెందుతుందని ఆమె అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆమె అన్నారు.ప్రజా పాలనలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,10 లక్షలకు ఆరోగ్యశ్రీ పెంపు,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఆమె గుర్తు చేశారు.ఇందిరమ్మ ఇళ్ళను కూడా మహిళల పేరు మీదనే మంజూరు చేస్తున్నామని ఆమె అన్నారు.మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని,మంచి ఆశయంతో తెలంగాణ ప్రజా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని కామారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ అన్నారు అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులు అందజేస్తున్నామని,ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అర్హులు అధైర్య పడవలసిన అవసరం లేదని ఆమె తెలిపారు.

# మైలార్ దేవ్ పల్లి డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం







**అభివృద్ధి పనుల పరిశీలనలో నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,జులై18(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందని నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం డివిజన్ పరిధిలోని మోహన్ రెడ్డినగర్ లో స్థానికుల విజ్ఞప్తి మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జీహెచ్ఎంసీ జలమండలి అధికారులతో కలిసి పర్యవేక్షించారు. సీసీ రోడ్డు పనులకు నూతన ఎస్టిమేషన్,లు వేసి వీలైనంత త్వరగా పనులను ప్రారంభించే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు.భూగర్భ డ్రైనేజీ పైప్లైన్ వ్యవస్థ దెబ్బ తినడంతో నూతన పైప్ లైన్ కొరకు చర్యలు చేపట్టాలని,రానున్న బోనాల పండుగను దృష్టిలో ఉంచుకుని అమ్మవారి దేవాలయం పరిసర ప్రాంతాలలో ప్యాచ్ వర్క్ పనులు మరమత్తు పనులు విద్యుత్ దీపాలు తదితర అన్ని పనులను త్వరగా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.పండగ వేల ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...స్థానికంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడ్డా సహించేది లేదన్నారు.మెరుగైన మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ రానున్న రోజుల్లో మరెన్నో అభివృద్ధి పనులు చేపట్టి మోడల్ డివిజన్ గా తీర్చిదిద్దుతామన్నారు. భవిష్యత్‌లో జనాభాకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్,జలమండలి సూపర్ వైజర్ లోక్ నాథ్,రామ్ కీ సిబ్బంది నరసింహ సంతుగౌడ్, కురుమూర్తి రోహిత్ అశోక్ రాహుల్ నాని,బబ్లూ,ఎన్ను శంకర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి సంతోష్ రాజు నటరాజ్ లక్ష్మణ్ విష్ణు బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు అంకిత భావంతో పనిచెయ్యాలి





**ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు**

**మందమర్రి,జులై18 (సూర్యరేఖ)** ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేసినప్పుడే నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి మార్గం సులువుతుందని డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ తో కలిసి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు కేకే ఓసిపిని సందర్శించి వ్యూ పాయింట్ నుండి పని ప్రదేశాలు పరిశీలించడంతో పాటు ఉత్పత్తి, ఉత్పాదకతపై సమీక్షించారు.అదేవిధంగా వ్యూపాయింట్ సమీపంలో మొక్కలు నాటారు. తదనంతరం కేకే ఓసీ క్వారీలో పని ప్రదేశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు సలహాలు,సూచనలు అందించారు.అదేవిధంగా కేకే ఓసీలో నిర్మిస్తున్న పిఓబి ప్లాంటును సందర్శించి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.కేకే 01 రైల్వే సైడింగ్, కేకే ఓసి ఆర్ ఆర్ ప్రాజెక్టును సందర్శించారు. వర్షాకాలంలో ఉత్పత్తికి విఘాతం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు.ఆ తర్వాత మంద మర్రి ఏరియాలోని అన్ని గనుల మేనేజర్లతో,అన్ని డిపార్ట్మెంట్ల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్,కెకె ఓసి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, గని మేనేజర్ రామరాజు,ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జ,సివిల్ ఎస్ఈ రాము,సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

**మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్.**



**కామారెడ్డి,జూలై 18(సూర్యరేఖ)** స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ జెడ్పిటిసి,ఎంపీటీసీ, సర్పంచి స్థానాల్లో విజయం సాధించాలని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు.శుక్రవారం కామారెడ్డిలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా కామారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్యనాయకుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మాట్లాడుతూ...గత అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధపు హామీలు ఇచ్చి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని గోవర్ధన్ అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటూ మరోసారి దొంగ నాటకానికి తెర లేపారని ఆయన అన్నారు అసెంబ్లీ తీర్మానం చేసిన తర్వాత ఆర్డినెన్స్ చేసిన చెల్లదని మేధావులు చెప్తున్నా పట్టించుకోకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరించిస్తుందని కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరిట కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో మాట్లాడించారని హామీనే మర్చిపోయారని విమర్శించారు సర్పంచ్ జెడ్పిటిసి మున్సిపల్ ఎన్నికలు వేరువేరుగా పెట్టిన ఒకేసారి పెట్టిన ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు నాయకులు గ్రామాల వారీగా మండలాల వారీగా కార్యకర్తలను సమయత్వం చేయాలని సూచించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చక కాలయాపన చేస్తుందని ఆయన అన్నారు.కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, మహిళలకు లక్ష రూపాయలు చెక్కుతో పాటు తులం బంగారం పెన్షన్ 400 కు పెంచి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి మర్చిపోయారని విమర్శించారు.ప్రతి ఇంటికి వెళ్లి ఈ ప్రచారాలను ప్రజలకు తెలియజేయాలని ఆయన అన్నారు. ప్రజలకు వివరించాలని మాజీ ఎమ్మెల్యే కంప గోవర్ధన్ అన్నారు.ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు దగ్గర పడుతున్న స్థానిక ఎన్నికలు నిర్వహించడం లేదని,కోర్టు మెట్టికాయ వేస్తే ఎన్నికలు హడావిడిగా నిర్ణయించడానికి ప్రభుత్వం సమాయత్తం అయిందని విమర్శించారు.ఈ సమావేశంలో నాయకులు ప్రభాకర్ రెడ్డి తోపాటు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిని స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి..

**కలెక్టర్ కుమార్ దీపక్**



**బెల్లంపల్లి,జూలై18 (సూర్యరేఖ)** బెల్లంపల్లి మున్సిపాలిటీలో చెత్త నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. మున్సిపాలిటీలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు.అమృత్ 2.0 పథకంలో కొనసాగుతున్న నీటి ట్యాంక్ నిర్మాణాలను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.మిషన్ భగీరథ,అమృత్ 2.0పథకం కింద నివాసాలకు తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వర్షాకాలం దృష్ట్యా, దోమలు ఈగలు పెరగకుండా జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు.

## బెల్లంపల్లిలో ఏసీబీ దాడులు

**పట్టుబడ్డ అధికారిణి**



**బెల్లంపల్లి,జులై18(సూర్య రేఖ)**బెల్లంపల్లిలో ఏసీబీ అధికారులు శుక్రవారం దాడులను నిర్వహించారు.పట్టణంలోని కార్మిక సహాయ అధికారి కార్యాలయంపై దాడులు చేశారు.ఓ మహిళ వద్ద నుంచి రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా లేబర్ ఆఫీసర్ సుకన్యను పట్టుకున్నారని,చనిపోయిన కార్మికులకు భీమా చెల్లింపు,కార్మికుల కూతుర్ల పెళ్లిళ్లు,డెలివరీ ఖర్చులకోసం కార్మిక శాఖ చెల్లించే ప్రతి పనిలో డబ్బులు తీసుకోవడం కార్మిక శాఖ పరిపాటిగా మారిందని,అక్కడున్న బాధిత ప్రజలు తెలిపారు.

## గిరిజన గర్జన విజయవంతం చేయాలి

**రానా ప్రతాప్ రాథోడ్**



**కామారెడ్డి,జూలై18(సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో ఈ నెల 27న నిర్వహించనున్న గిరిజన గర్జనను విజయవంతం చేయాలని గిరిజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాణా ప్రతాప్ రథోడ్ పిలుపునిచ్చారు.గిరిజన ఘర్జనకు రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ రామచందర్ నాయక్ హాజరుకానున్నారని ఆయన తెలిపారు.జిల్లాలోని గిరిజన సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని రాథోడ్ గిరిజన సోదరులను కోరారు.ఈ సమావేశంలో కామారెడ్డి జిల్లా లంబాడ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గణేష్ నాయక్ పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య..



**రాజేంద్రనగర్,జూలై 18(సూర్యరేఖ)** కుటుంబ కలహాలతో ఒక వ్యక్తి సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం...కాటేదాన్ టీఎన్జీవోఎస్ కాలనీకి చెందిన ఆనంద్ రెడ్డి(41) డ్రైవర్‌గా పని చేస్తుండేవాడు.కొన్ని రోజులుగా పనిలేక ఆయన ఖాళీగా ఉంటున్నాడు.కొంతకాలంగా ఇంట్లో గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మనస్థాపం చెందిన ఆనంద్ రెడ్డి శుక్రవారం తన ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.కుటుంబ సభ్యులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతుడికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.

# సింగరేణి పాఠశాలలో రక్తహీనత అవగాహన కార్యక్రమం





**మందమర్రి,జులై18(సూర్య రేఖ)** పట్టణంలోని కళ్యాణిఖని సింగరేణి ఉన్నత పాఠశాలలో ఆరు నుండి పదోవ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్న సుమారు 145 మంది విద్యార్థినులకు సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు.రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ ఆధ్వర్యంలో కళ్యాణిఖని సింగరేణి ఉన్నత పాఠశాలలో శుక్రవారం రక్త హీనత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ డాక్టర్స్ వైద్య సిబ్బంది పాల్గొని విద్యార్థుల ఆరోగ్య స్థితిని పరిశీలించి,వారికి రక్తంలోని హిమోగ్లోబిన్ స్థాయి శారీరక బలహీనత తదితర విషయాలపై పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం రక్తహీనత (అనీమియా) తక్కువగా ఉన్న విద్యార్థులను గుర్తించి వారికీ అవసరమైన ఔషధాలు విటమిన్ మాత్రలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడేలా ముందస్తు వైద్య జాగ్రత్తలతో కూడినదిగా ఏర్పాటు చేయబడిందని,పిల్లల ఆరోగ్యం పట్ల సింగరేణి సంస్థ చూపుతున్న చొరవకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యాపక వర్గం తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ లోకనాథ్ రెడ్డి,సానిటరీ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ రావులకు సింగరేణి ఉన్నత పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ వైద్య సిబ్బంది పాఠశాల అధ్యాపక వర్గం,విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన సమాజానికి పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

**మున్సిపల్ కమిషనర్ రాజలింగు**



**మందమర్రి,జులై18(సూర్య రేఖ)** ఆరోగ్యకరమైన సమాజానికి,వ్యక్తిగత సమాజానికి పరిసరాల పరిశుభ్రత ముఖ్యమని,సామాజిక బాధ్యతతో మన పరిసరాలను పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మందమర్రి పురపాలక సంఘం కమిషనర్ తుంగపిండి రాజలింగు అన్నారు.శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని ఊరు రామకృష్ణాపూర్ గ్రామంలో కమిషనర్ డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు.మున్సిపల్ సిబ్బందిచే పిచ్చి మొక్కలను తొలగింపు కాలువల్లో పేరుకుపోయిన చెత్త శుభ్రం చేయడం వంటి పారిశుధ్ధ పనులను దగ్గర ఉండి పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం బాగుంటుందని అన్నారు.ఇంటి పరిసరాల్లో పాత ఇనుప సామాగ్రి నీరు నిలువ లేకుండా చూసుకోవాలని నిల్వ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెందుతాయని తద్వారా విష జ్వరాలు సంభవిస్తాయని అన్నారు.రోడ్లపై చెత్త వేయకుండా జాగ్రత్తలు పాటించాలని ప్రజల భాగస్వామ్యం ఉండే వినూత్న శుభ్రత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# నమ్మిన వారికి కొంగుబంగారం మహంకాళి మాత

### గత కాలం నుండి రామాయంపేట రక్షణ దేవతగా అమ్మోరు గడ్డ తల్లి వందల సంవత్సరాల రావి చెట్టు

### నాగేంద్ర నీ రూపం పూర్వంలో బలులుగొన్న దేవత నేడు కరుణాల తల్లి ప్రతి ఏట బోనాలు భక్తిశ్రద్ధలతో

### పూజలు నిత్య పూజలతో అమ్మవారు ప్రసన్నత నేడే కళ్యాణం,ఆదివారం బోనాల ప్రదక్షిణ








**రామాయంపేట,జూలై17(సూర్య రేఖ)** లోకాలనేలే మహంకాళి మాత విశ్వ ప్రళయాన్ని నిర్వర్తించి పాపులను శిక్షించి దన్మార్కులను రక్షించి దుర్గగా అజ్ఞానం నుండి చైతన్యం చేసే సరస్వతిగా సిరి సంపదలను ఇచ్చి సంతానం విజయాలను విజయలక్ష్మి స్వరూపం రామాయంపేట పట్టణంలో వందల సంవత్సరాల క్రితం కలరా వ్యాధి వ్యాపించి ప్రజలు నష్టపోతున్న సమయంలో సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహంకాళి ప్రతి రూపమును పట్టణానికి చెందిన సరాపు వంశీయులు అమ్మవారిని అమ్మోరు గడ్డ ప్రాంతంలో ప్రతిష్టించినట్టు తెలుపుతారు.అమ్మవారి దయతో ప్రజలు కలర వ్యాధి నుండి తేరుకొనడంతో ప్రజలు కొంగు బంగారంగా రామాయంపేట రక్షణ దేవతగా పూజిస్తూ ప్రతి సంవత్సరం గతంలో దున్నపోతుల బలి కూడా ఇచ్చేవారు. కానీ అమ్మవారిని సాత్విక దేవతగా పురోహితుల చేత పునర్ ప్రతిష్ట చేయడంతో పాటు అమ్మవారికి నిత్య పూజాదులు ఏర్పాటు చేయడం జరిగింది.ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో అమ్మవారి ఉత్సవాల్లో ఐదు రోజులపాటు జరిగే అంకురార్పణతోపాటు అభిషేకం నోములు కళ్యాణం,బోనాల ఊరేగింపు ప్రదక్షిణ తోపాటు తొట్టెలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది.అనేకమంది కోరికలు ఫలించి సంతానం ఇష్ట కోరికలు ఆరోగ్యం కలగడంతో నేటి వరకు అమ్మవారికి ప్రతిరోజు భక్తుల సందడి కొనసాగుతూనే ఉంటుంది. దేవాలయం నానుకొని ఉన్న రావి చెట్టు వందల సంవత్సరాల నాగేంద్రుని రూపంగా స్థానికులు భక్తులు భావిస్తారు.ఆషాడ బోనాలలో రామాయంపేట నలుమూలల నుండి అన్ని కులాల నుండి బోనాల సమర్పణ జరుగుతుంది. ముఖ్యంగా సగర్ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక తొట్టెల కొటారు బండ్లు ప్రతి ఇంటి నుండి తీయడం జరుగుతుంది. పట్టణంలోని దుర్గమ్మ దేవాలయం నుండి దుర్గమ్మ బస్తీ యువజన సంఘం ఆడంబరంగా కొఠారుబండి గొర్రె పోతులతో కట్టించి పోతరాజులతో ఊరేగింపుగా వస్తారు. అమ్మవారికి తొట్టెల సమర్పిస్తారు.నేడు కళ్యాణోత్సవం తొట్టెల ఊరేగింపు జరుగుతుందని ఆలయ చైర్మన్ పాండురంగ చారి కొట్టిండా రవి తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**రామాయంపేట,జూలై18(సూర్య రేఖ)**మెదక్ లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా కాట్రియాల గ్రామానికి చెందిన నక్క చిన్న రాములు,మన్నె రాజు,రావుగారి స్రవంతి,కొప్పుల సంతోష్ కుమార్ అనారోగ్య కారణం చేత ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స తీసుకున్న తర్వాత సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగింది.లబ్ధిదారులకు శుక్రవారం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చేతుల మీదుగా రూ. 1,74,000 విలువ గల చెక్కులను అందించారు.ఈ సందర్భంగా చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ. సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని,ఈ చెక్కులు రావడానికి సహకరించిన ఎమ్మెల్యే రోహిత్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కమ్మరి రమేష్ చారి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్,మంచోజి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి రిటైర్డ్ కార్మికుని ఇంట్లో దొంగతనం

**6 తులాల బంగారం,10 తులాల వెండి అభరణాలు చోరీ**



**మందమర్రి,జులై18,(సూర్యరేఖ)** మందమర్రి పట్టణ పరిధిలోని బురద గూడెం గ్రామానికి చెందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు దుర్గం పోశం ఇంట్లో దొంగతనం జరిగినట్లు సీఐ శశిధర్రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా దొంగతనంకు సంబంధించిన వివరాలను సీఐ వెల్లడించారు.పోశం అతని భార్య లక్ష్మి,కొడుకు రాజ్ కుమార్,కోడలు సుమతో కలిసి బురదగూడెం లోని సొంత ఇంటిలో నివసిస్తున్నారు.ఇటీవల కోడలు సుమకు ప్రసవం కావడంతో ఆమె తల్లిగారి మంథని మండలం దుబ్బపెల్లికి కుటుంబ సమేతంగా వెళ్లారు.తిరిగి శుక్రవారం ఇంటికి వచ్చిన బాధితులకు తాళం పగల గొట్టి ఉండడంతో అనుమానం వచ్చి ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువ తెరిచి అందులోని సుమారు 6 తులాల బంగారం,10 తులాల వెండి అభరణాలు ఎత్తుకెళ్లారు.ఈ విషయాన్ని బాధితులు పోలీసులకు సమాచారం అందించగా వెంటనే సంఘటన స్థలాన్ని సీఐ శశిధర్ రెడ్డి,అదనపు ఎస్సై శ్రీనివాస్ పరిశీలించారు.దొంగల ఆచూకీ కనుగొనేందుకు వేలి ముద్ర సేకరణ నిపుణులు,డాగ్ స్క్వాడ్ బృందాలను పిలిపించామని తెలిపారు.రాజ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

## మార్కుక్ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి పర్యటన

**సిద్దిపేట** : మండల కేంద్రం లో ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. 67 శాంక్షన్ 33 గ్రౌండింగ్ అయ్యాయని అధికారులు కలెక్టర్ కి తెలిపారు. ఇల్లు మొదలు పెట్టని వారితో సమావేశం ఏర్పాటు చేసి కట్టుకొని ఎడల నోటీస్ ఇవ్వాలని వేరొక లబ్ధిదారునికి ఇవ్వాలని ఎంపీడీవో కి తెలిపారు. మోడుసు రాజిరెడ్డి, లక్కరాజు బాలమనీ, ములుగు లత లబ్ధిదారుల ఇండ్లను పరిశీలించి వేగంగా నిర్మాణం పూర్తి చేస్తే అంతే త్వరగా ప్రభుత్వం మీ అకౌంట్ లో నిధులు విడుదల చేస్తుందని తెలిపారు.గ్రామంలో ఓపెన్ డ్రైనేజ్ అక్కడక్కడ మురికి కాలువల తియ్యకుండా అపరిశుభ్రంగా ఉన్నందున 2 రోజుల్లో పూర్తి పరిశుభ్రంగా చేసి అంటువ్యాధులు రాకుండా స్ప్రే చెయ్యాలని పంచాయతీ కార్యదర్శి నీ ఆదేశించారు. మండల తహసిల్దార్ కార్యాలయం లో భూ భారతి అప్లికేషన్ ప్రక్రియ గూర్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. భూ భారతి అప్లికేషన్ లలో డైలీ ప్రోగ్రెస్ కనిపించాలి. ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అప్లికేషన్స్ పరిష్కరించాలని ఆదేశించారు. కొత్త రేషన్ కార్డ్స్ ఎన్ని సభ్యుల చేర్చినవి ఎన్ని రేషన్ కార్డ్స్ ఉన్నాయో వివరాలను అడిగి తెలుసుకున్నారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల లో మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలిం చారు. కూరను మెనూ ప్రకారం నాణ్యమైన ఆహార పదార్థాలు వాడుతూ రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశిం చారు. పాఠశాల ప్రాంగణం మొత్తం తిరిగారు. వాలీబాల్ ఆడుతున్న విద్యార్థుల వద్దకు వెళ్ళి మాట్లాడారు.ఇష్టమైన ఆట పూర్తిగా నేర్చుకోవాలని, ఆట ఒక స్ఫూర్తి మరియు లీడర్ షిప్ క్వాలిటీ నేర్పిస్తుంది బాగా ఆడాలనీ విద్యార్థులకు సూచించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. ఉపాధ్యాయుల లీవ్ లెటర్ లు చూశారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.10 వ తరగతి లోని వెళ్ళి తెలుగులో పోతన పద్యం అడిగారు. పద్యం చదవడమే కాకుండా బావం కూడా అర్థం చేసుకోవాలని మాతృభాష లో ఎన్నో ధర్మ సూక్తులు ఉంటాయనీ వాటి ద్వారా మన జీవితం లో ఎన్నో నేర్చుకోవచ్చు. అందుకే తెలుగు తప్పనిసరిగా చదవడం రాయడం అర్థం నేర్చుకోవాలని నిత్య జీవితం లో ఎంతో ఉపయోగ పడుతుందని విద్యా ర్థులకు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంన్నీ జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓపి ఎంత, సాధారణంగా ఎలాంటి కేస్ లు వస్తాయని సిబ్బందిని అడిగి తెలుసుకు న్నారు. సీజనల్ వ్యాధులు వివిధ అంటూ వ్యాధులకు సంబంధించిన అన్ని మెడికల్ పరికరాలు అన్ని పిఎచ్సి లో తప్పనిసరిగా ఉంచుకోవాలని ఆదేశించారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మార్కుక్ మండల సమీకృత ఆఫీస్ కాంప్లెక్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి లోపల మొత్తం శుభ్రం చెయ్యాలనీ మంత్రుల ఆధ్వర్యంలో ప్రారంభానికి సిద్ధం చెయ్యాలని తెలిపారు.కలెక్టర్ వెంట తహసీల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ జాతర బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ భాస్కర్





**రామకృష్ణాపూర్,జులై18(సూర్య రేఖ)** ఈ నెల 20 తేదీన జరిగే గాంధారి మైసమ్మ జాతర బందోబస్తు ఏర్పాట్లను డీసీపీ భాస్కర్ శుక్రవారం పరిశీలించారు. కోరిన కోరికలు తీర్చే మహిమ గల తల్లి మైసమ్మ తల్లి ఆషాఢా మాసం చివరి ఆదివారం రోజున నిర్వహించే బోనాల జాతరకు మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపాలిటీ బొక్కలగుట్ట జాతీయ రహదారి ప్రక్కన కొలువు దీరిన గాంధారి మైసమ్మ ఆలయాన్ని అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండే కాక ఇతర జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని వసతులు కల్పించారు.కోళ్ళు,మేకలు బలి ఇచ్చి మొక్కలు చెల్లించుకునేవారు అటవి శాఖ అధ్వర్యంలో నిర్మించిన పార్క్ లో వన భోజనాలకు నీటి వసతితో ఇతర సదుపాయాలను కల్పించారు. బొక్కలగుట్ట వాగు ఒడ్డు నుండి 250 బోనాలను మహిళ భక్తులు నెత్తిన ఎత్తుకొని అమ్మవారికి సమర్పించి మొక్కలు చెల్లించుకుంటారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. బందోబస్తు ఏర్పాట్లను మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ శుక్రవారం పరిశీలించారు. జాతరకు రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి వస్తున్న నేపథ్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు.ఆలయానికి ప్రక్కనే జాతీయ రహదారి ఉన్నందున ట్రాఫిక్ పై ఆంక్షలు విధించడం జరుగుతుందని వాహనదారులు సహకరించాలని కోరారు. మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి,రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ తో పాటు ఇద్దరు ఎసిపి ఏడుగురు సీఐ,20 మంది ఎస్సైలు,సుమారు 200 మంది పోలీస్ సిబ్బంది బందోబస్తులో పాల్గొంటారని చెప్పారు.ఈ సందర్భంగా డీసీపీ భాస్కర్ ను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

# గ్లామర్లీ సాఫ్ట్ వేర్ తో ఆంగ్లం సమస్యను అధిగమించొచ్చు





**ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ ప్రొఫెసర్ డాక్టర్ కెబి.ఈశ్వరి**

**రాజేంద్రనగర్,జులై18(సూర్యరేఖ)** గ్లామర్లీ సాఫ్ట్ వేర్ తో ఆంగ్లం సమస్యను అధిగమించొచ్చు అని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ డీన్ అఫ్ పీజీ స్టడీస్ ప్రొఫెసర్ డాక్టర్ కెబి. ఈశ్వరి అన్నారు.వ్యవసాయ శాస్త్ర విద్యార్థులు తమ క్షేత్ర,అధ్యాయన అంశాలను ఆర్టికల్స్,థీసెస్ లను బాగా రాయటానికి గ్లామర్లీ సాఫ్ట్ వేర్ ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు.శుక్రవారం వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో యూనివర్సిటీ లైబ్రరీ కేఎంసీ నిర్వహించిన వర్క్ షాప్ లో ముఖ్య అతిథిగా ప్రసంగిస్తున్నారన్నారు. కేఎంసి యూనివర్సిటీ లైబ్రరీయన్ డా.వివేకవర్ధన్ ప్రసంగిస్తూ తమ లైబ్రరీ సేవలు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ద్వారా డిజిటల్ పద్ధతుల్లో సేవలు అందించే,క్రమంలో ఈ కార్యక్రమ నిర్వహణ జరిగిందని అన్నారు. విద్యార్థులు ఇంగ్లీష్ భాషలో బాగా రాయడానికి గ్లామర్లీ సాఫ్ట్ వేర్ ను నేర్చుకోవాలని కోరారు.ఈ సభలో గెస్ట్ అఫ్ హనర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ ఎం.గోవర్ధన్ మాట్లాడుతూ. తాము విద్యార్థులుగా ఉన్న కాలంలో ఇంగ్లీష్ భాషలో రాయటానికి ఇబ్బందులు పడేవారమని ఇప్పుడు ఉన్న అవకాశాలు అప్పట్లో లేవని అన్నారు.గ్లామర్లీ రిసోర్స్ పర్సన్ చినాయి హోలామ్ సాఫ్ట్ వేర్ విషయాలను,ఉపయోగాలను,లాభాలను ఎలా వాడాలో వివరించారు.అనంతరం కేఎంసి అసిస్టెంట్ లైబ్రేరియన్ డాక్టర్ ఎన్‌పీ.రవికుమార్ మాట్లాడుతూ..గ్లామర్లీ సాఫ్ట్ వేర్ సంబందించి అన్ని సహాయ సహాకారాలను ఎప్పుడైనా విద్యార్థులకు అందిస్తామని తెలియజేశారు.

# జూలై 23 న విద్యసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

**జగిత్యాల :** రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 23న తలపెట్టిన రాష్ట్ర వ్యాప్తంగా బందు జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రజినీకాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమాలిక్ కోరారు.శుక్రవారంఎస్ఎఫ్ఐ జగిత్యాల జిల్లా కార్యాలయంలో వామపక్ష విద్యార్థి సంఘాలు ఎస్ఎఫ్ఐ, ఏఎస్ఎఫ్ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రజినీకాంత్, ఏఐఎస ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమాలిక్ హాజరై వారు మాట్లాడుతూ. గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలు,ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకోడం కారణంగా అధికారాన్ని కోల్పోయింది. కేసిఆర్‌ను గద్దె దించే పోరాటల్లో ఈ వామపక్ష విద్యార్థి సంఘాలు ప్రధాన పాత్ర పోషించాయిన్నారు.గత ప్రభుత్వం చేసిన తప్పిదలు మేము చేయము పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు బకాయిలను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తామని, విద్య రంగానికి 15% నిధులు కేటాయిస్తామని, నిరుద్యోగ సమస్య తీరుస్తామని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనా అందిస్తామని అధికారంలోకి వచ్చిన ఈ రేవంత్ రెడ్డి సర్కార్ 2 సంవత్సరలు కావొస్తున్న కూడ ఇప్పటి వరకు పెండింగ్ బకాయిలను విడుదల చేయకపొగ కనీసం విద్య రంగం ఎదురకొంటున్న సమస్యలపై ఒక సమీక్షా సమావేశం నిర్వహించకుండా కాలయాపన చేస్తుందన్నారు.ఇప్పటివరకు విద్య శాఖ మంత్రిని నియమించకుండా,ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ విచ్చలవిడిగా ప్రైవేట్ యూనివర్సిటీలకు అనుమతులిస్తూ పేద,మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రకు తెరలేపుతూన్నరన్నారు.ప్రజా పాలనా అని మాటల్లో




చెపుతూ,ఆచరణలో అప్రజాస్వామ్య పాలనా కొనసాగుతుందన్నారు.ఇచ్చిన ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి ప్రశ్నించే వారిపైన అక్రమ కేసులు పెడుతున్నారన్నారు.ఒకవైపు ధనిక రాష్ట్రం అంటూనే మరో వైపు ఖజానా ఖాళీగా ఉందని నిస్సిగ్గుగా మాట్లాడుతున్న తీరు చేతగాని తనానికి నిదర్శనమన్నారు.ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని ఇచ్చిన హామీలను అమలు చేస్తూ,ఎలాంటి పెండింగ్ బకాయిలు పెట్టకుండా,విద్య రంగంలో ఉన్నా అన్ని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ, ఫీజు నియంత్రనా చట్టం తీసుకోస్తు, విద్యార్థులందరికి ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని మరియు జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 23 న తలపెట్టిన విద్య సంస్థల బంద్ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని బంద్ ను విజవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ నాయకులు కో కన్వీనర్ చంద్,రాకేష్ ప్రేమ్ కుమార్, రహీమ్, రామచంద్ర, సంజయ్, విగ్నేష్, శ్రీకాంత్, నాయకులు పాల్గొన్నారు.

## ఇనగండ్లలో క్షయ వ్యాధి క్యాంప్ నిర్వహణ

**సి.బెళగల్ :** క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సి.బెలగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మిథున్ న్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం సి.బెలగల్ మండలంలోని ఇనగండ్ల గ్రామంలో టీబి ముక్త అభియాన్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి నిర్మూలన క్యాంపు నిర్వహించారు. గ్రామంలో 104 వాహనంతో వద్ద 60 సంవత్సరాలు దాటిన వృద్ధులకు బిపి, షుగర్, ఆయాసం దగ్గు లక్షణాలున్న వారికి గల్ల పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో టీబీ లక్షణాలు ఉన్న వ్యక్తులకు ఉచితంగా ఆరు నెలల పాటు ఉచితంగా మందులు పంపిణీ చేసి, పోషకాహారం కోసం ప్రతినెల 1000 రూపాయల ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. క్షయ అంటువ్యాధి కనుక తగు జాగ్రత్తలు తీసుకుంటే ఆరు నెలల్లోపు టీబి వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్వైజర్ నాగమహేంద్ర, చిన్నయ్య, ఏఎన్ఎం జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ సీఎం గా ఉన్నప్పుడు కేటీఆర్.. వేరు వేరుగా లోకేష్.. జగన్‌తో రహస్య భేటీ

**బీజేపీ డైరెక్షన్ లో ఓ ఫామ్ హౌజ్ లో భేటీ జరిగింది**

**కేటీఆర్ సమాధానం చెప్పాలని జగ్గారెడ్డి డిమాండ్**



**హైదరాబాద్ :** కేసీఆర్ సీఎం గా ఉన్నప్పుడు కేటీఆర్..వేరు వేరుగా లోకేష్..జగన్ తో రహస్య భేటీ బీజేపీ డైరెక్షన్ లో ఓ ఫామ్ హౌజ్ లో భేటీ జరిగిందని దీనిపై కేటీఆర్ సమాధానం చెప్పాలని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి డిమాండ్ చేసారు.ఎం రేవంత్ మీలాగా సాటు మాటు మీటింగులు పెట్టడు సాటు కి సంసారం చేసిది మీరు..బురద జల్లేది మా పైనా..?అని ఆగ్రహం వ్యక్తం చేసారు. శుక్రవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ పదేళ్లలో కెసిఆర్ సీఎం గా ఉన్నప్పుడు ఏం జరిగింది అనేది ప్రజలకు తెలుసు . అందుకే రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ కి పట్టం గట్టారు. . పదేళ్లలో కేసీఆర్ సచివాలయం రాలేదు .. ప్రజల మధ్య తిరగలేదు డిల్లీకి వెళ్ళి కేంద్రాన్ని కలిసింది లేదు కేసీఆర్ . అధికారం పోయే సరికి.. షాక్ లో ఉన్నారు. పదేళ్లు రాజభోగాలు అనుభవించి... ఇప్పుడు లేకపోయేసరికి షాక్ లో ఉన్నారు . సీఎం రేవంత్..కేంద్రం తో నిధులు సమకూర్చుకోవాలి.సీఎం గా వాళ్ళ బాధ్యత వాళ్ళు నెరవేర్చడం తప్పా..? . సీఎం తో పాటు ఉత్తం..శ్రీధర్ బాబు కూడా ఉన్నారు బిఆర్ఎస్ వాళ్లకు కళ్ళు దొబ్బినయా..? అని ప్రశ్నించారు. కండ్లు కనపడటం లేదనిపిస్తుందిమీకు బాధ్యత లేదు... బరువు లేదుమాపై ప్రజలు పెట్టిన బరువు..బాధ్యతలు తీర్చే పనిలో ఉన్నాం మీరు ఫార్మ్ హౌస్ లో పడుకున్నారు అని...మమ్మల్ని కూడా ఫార్మ్ హౌస్ లో ఉండాలి అంటారా..ఏంది అని ప్రశ్నించారు.

## మార్కుక్ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి పర్యటన

**సిద్దిపేట :** మండల కేంద్రం లో ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. 67 శాంక్షన్ 33 గ్రౌండింగ్ అయ్యాయని అధికారులు కలెక్టర్ కి తెలిపారు. ఇల్లు మొదలు పెట్టని వారితో సమావేశం ఏర్పాటు చేసి కట్టుకొని ఎడల నోటీస్ ఇవ్వాలని వేరొక లబ్ధిదారునికి ఇవ్వాలని ఎంపీడీవో కి తెలిపారు. మోడుసు రాజిరెడ్డి, లక్కరాజు బాలమనీ, ములుగు లత లబ్ధిదారుల ఇండ్లను పరిశీలించి వేగంగా నిర్మాణం పూర్తి చేస్తే అంతే త్వరగా ప్రభుత్వం మీ అకౌంట్ లో నిధులు విడుదల చేస్తుందని తెలిపారు.గ్రామంలో ఓపెన్ డ్రైనేజ్ అక్కడక్కడ మురికి కాలువల తియ్యకుండా అపరిశుభ్రంగా ఉన్నందున 2 రోజుల్లో పూర్తి పరిశుభ్రంగా చేసి అంటువ్యాధులు రాకుండా స్ప్రే చెయ్యాలని పంచాయతీ కార్యదర్శి నీ ఆదేశించారు. మండల తహసిల్దార్ కార్యాలయం లో భూ భారతి అప్లికేషన్ ప్రక్రియ గూర్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. భూ భారతి అప్లికేషన్ లలో డైలీ ప్రోగ్రెస్ కనిపించాలి. ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అప్లికేషన్స్ పరిష్కరించాలని ఆదేశించారు. కొత్త రేషన్ కార్డ్స్ ఎన్ని సభ్యుల చేర్చినవి ఎన్ని రేషన్ కార్డ్స్ ఉన్నాయో వివరాలను అడిగి తెలుసుకున్నారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల లో మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలిం చారు. కూరను మెనూ ప్రకారం నాణ్యమైన ఆహార పదార్థాలు వాడుతూ రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశిం చారు. పాఠశాల ప్రాంగణం మొత్తం తిరిగారు. వాలీబాల్ ఆడుతున్న విద్యార్థుల వద్దకు వెళ్ళి మాట్లాడారు.ఇష్టమైన ఆట పూర్తిగా నేర్చుకోవాలని, ఆట ఒక స్ఫూర్తి మరియు లీడర్ షిప్ క్వాలిటీ నేర్పిస్తుంది బాగా ఆడాలనీ విద్యార్థులకు సూచించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. ఉపాధ్యాయుల లీవ్ లెటర్ లు చూశారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.10 వ తరగతి లోని వెళ్ళి తెలుగులో పోతన పద్యం అడిగారు. పద్యం చదవడమే కాకుండా బావం కూడా అర్థం చేసుకోవాలని మాతృభాష లో ఎన్నో ధర్మ సూక్తులు ఉంటాయనీ వాటి ద్వారా మన జీవితం లో ఎన్నో నేర్చుకోవచ్చు. అందుకే తెలుగు తప్పనిసరిగా చదవడం రాయడం అర్థం నేర్చుకోవాలని నిత్య జీవితం లో ఎంతో ఉపయోగ పడుతుందని విద్యా ర్థులకు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంన్నీ జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓపి ఎంత, సాధారణంగా ఎలాంటి కేస్ లు వస్తాయని సిబ్బందిని అడిగి తెలుసుకు న్నారు. సీజనల్ వ్యాధులు వివిధ అంటూ వ్యాధులకు సంబంధించిన అన్ని మెడికల్ పరికరాలు అన్ని పిఎచ్సి లో తప్పనిసరిగా ఉంచుకోవాలని ఆదేశించారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మార్కుక్ మండల సమీకృత ఆఫీస్ కాంప్లెక్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి లోపల మొత్తం శుభ్రం చెయ్యాలనీ మంత్రుల ఆధ్వర్యంలో ప్రారంభానికి సిద్ధం చెయ్యాలని తెలిపారు.కలెక్టర్ వెంట తహసీల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జోధ్‌పూర్‌కు రైలు ప్రారంభం



**హైదరాబాద్ :** హైదరాబాద్, జోధ్‌పూర్ మధ్య రోజు వారీ డైరెక్ట్ రైలును ప్రవేశపెట్టాలని కేంద్ర బొగ్గు, గనుల మంత్రి జి కిషన్ రెడ్డి చేసిన అభ్యర్థనకు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. ఇది జూలై 19న సాయంత్రం 5:30 గంటలకు కాచిగూడ రైల్వే స్టేషన్ నుండి ప్రారంభం కానుంది. అశ్విని వైష్ణవ్‌కు రాసిన లేఖలో హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో నివసిస్తున్న ఉత్తర భారతీయ సమాజాల గణనీయమైన జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తున్న హైదరాబాద్‌లోని ప్రజా సంక్షేమ సంస్థలు హైదరాబాద్, జోధ్‌పూర్ మధ్య రోజువారీ రైలు సేవను ప్రవేశపెట్టాలని కోరారు. చాలా కాలంగా ఉన్న ఈ డిమాండ్ వేలాది మందికి ? ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు, విద్యార్థులు, వ్యాపార ప్రయాణికులు, కార్మికులు, యాత్రికులు డైరెక్ట్ కనెక్షన్ లేకపోవడం వల్ల గణనీయమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్న వారికి చాలా ముఖ్యమైనది అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కిషన్ రెడ్డి స్పందిస్తూ.. గత రెండు దశాబ్దాలుగా హైదరాబాద్ రాజధాని నగరం నుండి ఆర్థిక, పారిశ్రామిక, సమాచార సాంకేతిక కేంద్రంగా అభివృద్ధి చెందిందని అన్నారు. పెద్ద మెట్రోపాలిటన్ ప్రాంతం, దాని విశ్వనగర స్వభావం భారతదేశం అంతటా ప్రజలు దీనిని తమ కర్మ భూమిగా మార్చుకునేలా చేశాయి. హైదరాబాద్, జోధ్‌పూర్ మధ్య కొత్త డైరెక్ట్ రైలును ఆమోదించినందుకు గౌరవనీయులైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ జీకి హైదరాబాద్ ప్రజల తరపున నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ సేవ వేలాది మందికి, ముఖ్యంగా హైదరాబాద్‌లోని పెద్ద రాజస్థానీ సంతతి జనాభాకు ప్రయోజనం చేకూరుస్తుంది, ప్రాంతీయ కనెక్టివిటీని పెంచుతుందని కిషన్ పేర్కొన్నారు.

# బిజినెస్

## మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు



అంతర్జాతీయంగా పసిడికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది.. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కోసారి పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతూ వస్తుంటాయి.. అయితే.. ఇటీవల కాలంలో బంగారం, వెండి ధరలు ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే.. ఆ తర్వాత స్వల్పంగా తగ్గినప్పటికీ.. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులతో మళ్లీ ధరలు పెరుగుతున్నాయి.. తాజాగా.. బంగారం ధర పెరగగా.. వెండి ధర స్వల్పంగా తగ్గింది. జులై 18 2025 శుక్రవారం ఉదయం 6 గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.99,340 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.91,060 గా ఉంది. పది గ్రాముల బంగారంపై రూ.10 మేర ధర పెరిగింది. వెండి ధర రూ.100 తగ్గి రూ.1,13,900 లుగా ఉంది. అయితే, ప్రాంతాల వారిగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,340 ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.91,060 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,23,900 గా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.99,340, 22 క్యారెట్ల ధర రూ.91,060లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,23,900 లుగా ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,490, 22 క్యారెట్ల ధర రూ.91,140 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,13,900 లుగా ఉంది.ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,340, 22 క్యారెట్ల ధర రూ.91,060 ఉంది. వెండి ధర కిలో రూ.1,13,900 గా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.99,340 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.91,060 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,23,900 లుగా ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.99,340, 22 క్యారెట్ల ధర రూ.91,060 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,13,900 లుగా ఉంది.

## బెంట్లే సిస్టమ్స్ అత్యాధునిక సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రదర్శన



ప్రముఖ ఇంజనీరింగ్ టెక్ దిగ్గజం బెంట్లే సిస్టమ్స్ గురువారం హైదరాబాద్‌లో తమ అత్యాధునిక సాఫ్ట్‌వేర్ సొల్యూషన్‌లను ప్రదర్శించింది. ఇవి భారతదేశంలో మెట్రో, నీటి సరఫరా, విద్యుత్ రవాణా, ఎయిర్‌పోర్ట్ విస్తరణ, 3డి సిటీ మ్యాపింగ్ వంటి బహుళ రంగాల్లో విస్తృతంగా ఉపయోగించబ డుతున్నాయని బ్రెంట్లే సిస్టమ్స్ సౌత్ ఏసియా రీజినల్ ఎగ్జిక్యూటివ్ కమలకన్నన్ తిరువది తెలిపారు. నగరంలో ఏర్పాటు చేసిన బెంట్లే ఇన్నోవేషన్ డేలో పాల్గొన్న కమలకన్నన్ అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తమ సాఫ్ట్‌వేర్ జల్ జీవన్ మిషన్, అమృత్ ప్రాజెక్ట్, నాగ్‌పూర్‌లో నీటి లీకేజీ తగ్గింపు వంటి కీలక ప్రాజెక్టులలో డిజిటల్ ట్విన్ టెక్నాలజీ ద్వారా ప్రణాళిక, డిజైన్, నిర్మాణం, నిర్వహణ దశలను సమర్థవంతంగా నిర్వహిస్తోన్నామన్నారు. నాగ్‌పూర్‌లో నీటి లీకేజీ తగ్గింపు వంటి ప్రాజెక్టులలో డిజిటల్ ట్విన్ టెక్నాలజీ ద్వారా ప్రణాళిక, డిజైన్, నిర్మాణం, నిర్వహణ దశలను సమర్థవంతంగా నిర్వహిస్తోన్నామన్నారు. విద్యుత్ రంగంలో ట్రాన్స్‌మిషన్ టవర్‌ల డిజైన్, నిర్వహణ, 3డి మోడలింగ్‌లో బెంట్లే సాఫ్ట్‌వేర్ ఉపయోగపడుతోందన్నారు.

# విమానంలో ప్రయాణించేటప్పుడు ఇలాంటివి ధరించకూడదు?



ఈ రోజుల్లో చాలా మంది సుదూర ప్రయాణాల కోసం విమానంలో ప్రయాణిస్తారు. కొంతమంది ఇప్పటికే విమానంలో ప్రయాణించి ఉండవచ్చు. కొందరు మొదటిసారి ప్రయాణం చేస్తుంటారు. మీరు కూడా విమానంలో ప్రయాణించాలని ప్లాన్ చేస్తుంటే, మీ విమాన ప్రయాణంలో మీరు ఏ వస్తువులను ధరించకూడదో తెలుసుకోవడం చాలా ముఖ్యం. కొన్ని వస్తువులను ధరించడం సర్వసాధారణం. కానీ విమానంలో భద్రతా నియమాల ప్రకారం, అవి కొన్నిసార్లు సరైనవి కావు. విమానంలో ప్రయాణించేటప్పుడు ఈ ప్రయాణం సాధారణ ప్రయాణం కంటే కొంచెం భిన్నంగా ఉంటుంది. విమానం లోపల వాతావరణం చాలా నియంత్రిస్తారు. కానీ దానిలో కూడా కొన్ని సవాళ్లు ఉన్నాయి. అక్కడ గాలిలో తేమ తక్కువగా ఉన్నట్లుగా, ఉష్ణోగ్రత హెచ్చుతగ్గులకు లోనవుతుంది. అలాగే సీటింగ్ స్థలం కూడా పరిమితంగా ఉంటుంది. అందువల్ల ఫ్యాషన్ కోసం మాత్రమే కాకుండా, సౌకర్యం, భద్రత కోసం కూడా విమానంలో సరైన దుస్తులను ధరించడం చాలా ముఖ్యం. విమానంలో ప్రయాణించేటప్పుడు మీరు చాలా బిగుతుగా లేదా మెరిసే దుస్తులను ధరించకూడదు. ఇది ప్రయాణంలో అసౌకర్యాన్ని కలిగిస్తుంది. కదలికలో సమస్యలను కలిగిస్తుంది. దీనితో పాటు, విమానంలో ప్రయాణించేటప్పుడు ఫ్లిప్-ఫ్లాప్స్, చెప్పులు లేదా హైహీల్స్ ధరించడం సరైనది కాదు. ఇవి అత్యవసర పరిస్థితుల్లో మీరు వేగంగా నడవకుండా లేదా పరిగెత్తకుండా నిరోధించవచ్చు. పాదాలకు సరైన రక్షణను అందించవు. కొన్నిసార్లు విమాన ప్రయాణంలో పాదాలు ఉబ్బుతాయి. అందుకే బిగుతుగా ఉండే బూట్లు ధరించకుండా ఉండండి. దుస్తులు, బూట్లు కాకుండా విమానంలో ప్రయాణించేటప్పుడు ఉపకరణాలు ధరించకుండా ఉండండి. ఇవి విమానాశ్రయ భద్రతలో సమస్యలను కలిగిస్తాయి. అలాగే విమాన ప్రయాణంలో కూడా తప్పిపోవచ్చు. విమానంలో ప్రయాణించేటప్పుడు సహజ బట్టతో తయారు చేసిన దుస్తులను ధరించండి. కాటన్, మెరినో ఉన్ని లేదా మోడల్ వంటివి. ఈ దుస్తులు చర్మానికి మంచివి, సౌకర్యవంతంగా ఉంటాయి. దీనితో పాటు విమానంలో ప్రయాణించేటప్పుడు పూర్తి దుస్తులు ధరించండి. ఇది మీ చర్మాన్ని వేడి వస్తువుల నుండి లేదా ఏదైనా అధిక ఉష్ణోగ్రత, స్థాయి నుండి సురక్షితంగా ఉంచుతుంది. అలాగే, లేయర్‌లలో ఉన్న బట్టలు తేలికపాటి లోపలి దుస్తులు, ఆపై వెచ్చని పొర, పైన తేలికపాటి జాకెట్ లేదా స్వెటర్ ధరించండి. దీనితో, ఉష్ణోగ్రత మారినప్పుడు మీరు సులభంగా మిమ్మల్ని మీరు సర్దుబాటు చేసుకోవచ్చు. మహిళలు ముఖ్యంగా విమాన ప్రయాణంలో స్కార్ఫ్ లేదా శాలువా తీసుకెళ్లాలి. మీరు దానిని దుప్పటిగా లేదా ప్రైవసీ కోసం ఉపయోగించవచ్చు. ఇవన్నీ కాకుండా కంప్రెషన్ సాక్స్ ధరించండి. మీ విమాన ప్రయాణం 3-4 గంటల కంటే ఎక్కువ ఉంటే లేదా మీకు ఏదైనా రక్త ప్రసరణ సమస్య ఉంటే ఈ సాక్స్, స్లిప్-ఆన్ షూస్ లేదా స్నీకర్స్ ధరించడం ఉత్తమం. ఇవి పాదాల వాపు, రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మీరు తేలికైన, సౌకర్యవంతమైన, పొరలుగా ఉన్న దుస్తులు ధరిస్తే ప్రయాణంలో మీరు మంచి అనుభూతి చెందడమే కాకుండా అత్యవసర పరిస్థితుల్లో కూడా మీరు సురక్షితంగా ఉంటారని నిపుణులు విశ్వసిస్తున్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా తగ్గనున్నాయా?



పెట్రోల్, డీజిల్ ధరలు త్వరలో తగ్గే అవకాశం ఉందని పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరి సూచించారు. ముడి చమురు ధరలు రాబోయే రెండు, మూడు నెలలు ప్రస్తుత స్థాయిలోనే ఉంటే, భారతదేశం పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించే అవకాశం ఉందని ఆయన గురువారం అన్నారు. భారతదేశం వివిధ దేశాల నుండి ముడి చమురును దిగుమతి చేసుకోవడానికి ప్రయత్నిస్తోందని ఆయన పేర్కొన్నారు. మన దగ్గర తగినంత చమురు ఉంది. ఇంధన భద్రత కోసం, భారతదేశం గతంలో కంటే ఎక్కువ దేశాల నుండి చమురు కొనుగోలు చేసే విధానంపై పనిచేస్తోందని అన్నారు. ఇదిలా ఉండగా, భారతదేశం తన ముడి చమురు దిగుమతి నెట్‌వర్క్‌ను గతంలో కంటే విస్తరించిందని పూరి అన్నారు. భారతదేశం ఇప్పుడు 27 దేశాల నుండి కాకుండా 40 దేశాల నుండి చమురును దిగుమతి చేసుకుంటోంది. చమురు మార్కెట్ వృద్ధిలో 16% భారతదేశం నుండే వచ్చిందని, కొన్ని నివేదికలు ఇది 25% వరకు పెరగవచ్చని చెబుతున్నాయి. రష్యా నుండి చమురు కొనుగోలు చేసే దేశాలపై ద్వితీయ ఆంక్షలు విధించే అమెరికా బెదిరింపుపై పూరి మాట్లాడుతూ, ప్రపంచంలోని మొత్తం చమురు ఉత్పత్తిలో రష్యా 10% వాటాను కలిగి ఉందని అన్నారు. రష్యా లేకపోతే చమురు ధర బ్యారెల్‌కు వి130 వరకు పెరిగేదని డేటా చూపిస్తుందన్నారు. టర్కీ, చైనా, బ్రెజిల్, యూరోపియన్ యూనియన్ కూడా రష్యా నుండి చమురు, గ్యాస్‌ను కొనుగోలు చేశాయన్నారు. గత వారం రష్యా నుండి ముడి చమురు కొనుగోలును కొనసాగించడం వల్ల ప్రపంచ ఇంధన ధరలు స్థిరంగా ఉండవచ్చని, లేకుంటే రష్యా నుండి చమురు దిగుమతులను నిలిపివేసి ఉంటే ముడి చమురు ధర బ్యారెల్‌కు వి120-130కి చేరుకునేదని మంత్రి అన్నారు.

# భారత ఓపెనర్‌కు షాకిచ్చిన ఐసీసీ.. ఇంగ్లండ్ జట్టు మొత్తానికి జరిమానా!

# స్పోర్ట్స్

క్రికెట్ స్ఫూర్తిని దెబ్బతీసే చర్యలను తీవ్రంగా పరిగణించే అంతర్జాతీయ క్రికెట్ మండలి హద్దు మీరిన ఆటగాళ్లకు జరిమానాలు విధిస్తుంటుంది. ఈ క్రమంలోనే భారత ఓపెనర్ ప్రతికా రావల్‌కు ఐసీసీ షాకిచ్చింది. ఇంగ్లండ్‌తో జరిగిన తొలి వన్డేలో కోడ్‌ను ఉల్లంఘించినందుకు ఓపెనర్‌కు మ్యాచ్ ఫీజులో 10 శాతం జరిమానా వేసింది. అంతటితోనే సరిపెట్టకుండా ఒక డీమెరిట్ పాయింట్ కేటాయించింది. నాట్ సీవర్ బ్రంట్ నేతృత్వంలోని ఆతిథ్య జట్టుకు కూడా భారీ ఫైన్ పడింది. స్లో ఓవర్ రేటు కారణంగా జట్టు సభ్యులకు మ్యాచ్ ఫీజులో 5 శాతం జరిమానా విధించింది ఐసీసీ.

జూలై 17న బర్మింగ్‌హామ్‌లో జరిగిన వన్డేలో ప్రతికా మైదానంలో రెండుసార్లు ఐసీసీ కోడ్‌ను ఉల్లంఘించింది. 18వ ఓవర్లో సింగిల్ తీసే క్రమంలో ఇంగ్లండ్ బౌలర్ లారెన్ ఫిలెర్‌ను ఢీకొట్టింది. 36 పరుగుల వద్ద ఔటైనా ప్రతీకా కోపాన్ని నియంత్రించుకోలేక సోఫీ ఎకిల్‌స్టోన్‌తో వాగ్వాదానికి దిగింది. దాంతో, రెండు పర్యాయాలు ఐసీసీ నియమావళి ఉల్లంఘనకు పాల్పడిన విషయాన్ని మ్యాచ్ అనంతరం రిఫరీ ఐసీసీ క్రమశిక్షణ కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. విచారణ సమయంలో భారత ఓపెనర్ తన పొరపాటును




అంగీకరించింది. దాంతో, లెవల్ 1 తప్పిదంగా పరిగణించి ఆమెకు మ్యాచ్ ఫీజులో పది శాతం కోత.. ఒక డీమెరిట్ పాయింట్ విధించారు.

**దీప్తి, జెమీమా మెరుపులతో..**

ఇంగ్లండ్ పర్యటనలో తొలిసారి టీ20 సిరీస్ కైవసం చేసుకున్న భారత మహిళల జట్టు వన్డే సిరీస్‌పైనా గురి పెట్టింది. తొలి వన్డేలో 259 పరుగుల ఛేదనలో దీప్తి శర్మ (62 నాటౌట్), జెమీమా రోడ్రిగ్స్(48)ల మెరుపులతో అద్భుత విజయంతో సిరీస్‌లో ముందంజ వేసింది హర్మన్‌ప్రీత్ కౌర్ సేన. జూన్ 19న లార్డ్స్ మైదానంలో జరుగబోయే రెండో మ్యాచ్‌లోనూ ఆతిథ్య జట్టును చిత్తు చేసి సిరీస్ పట్టేయాలనే కసితో ఉంది

## లార్డ్స్‌లో వీరోచిత పోరాటం.. 'మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్'గా జడ్డూ!



లార్డ్స్‌లో గెలవాల్సిన మ్యాచ్‌ను భారత జట్టు చేజార్చుకుంది. ప్రధాన బ్యాటర్లు విఫలమైన దశలో సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా అసమాన పోరాటంతో టీమ్‌ను గెలిపించేందుకు సర్వశక్తులు ఒడ్డాడు. టెయిలెండర్లతో కీలక భాగస్వామ్యాలు నెలకొల్పిన అతడు ఇంగ్లండ్ వెన్నులో వణుకుపుట్టించాడు. చరిత్రలో నిలిచిపోయే ఇన్నింగ్స్ ఆడిన జడ్డూ శ్రమకు తగిన గుర్తింపు దక్కింది. ఈ వెటరన్ ప్లేయర్‌ను ఆకాశానికెత్తేసిన ప్రధాన కోచ్ గౌతం గంభీర్ 'మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్' ట్యాగ్ ఇస్తున్నామని చెప్పాడు. 'లార్డ్స్ టెస్టులో ఐదోరోజు భారత టెయిలెండర్లు గొప్ప ప్రదర్శన చేశారు. ముఖ్యంగా జడేజా అద్భుత పోరాటం కనబరిచాడు. అందకే అతడు టీమిండియాకు మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్' అని గౌతీ అన్నాడు. సహాయక కోచ్ రియాన్ టెన్ డస్చేట్ సైతం ఇదే అభిప్రాయం వెలిబుచ్చాడు. 'లార్డ్స్ మైదానంలో జడేజా బ్యాటింగ్ వేరే లెవల్‌లో సాగింది. గత రెండు మ్యాచుల్లో అతడు నిలకడగా రాణించాడు. జడ్డూ డ్రెస్సింగ్ రూమ్‌కు ప్రశాంతత తీసుకొచ్చాడు. నేను కొన్ని ఏళ్లుగా అతడిని గమనిస్తున్నా. జడేజా ఆటలో ఎంతో పరిణతి సాధించాడు. నిఖార్సైన బ్యాటర్‌గా అవతరించాడు' అని డస్చేట్ వెల్లడించాడు.


## అతడికి రెస్ట్ ఏమి అవసరం లేదు.. రెండు టెస్టుల్లోనూ ఆడించండి

అండర్సన్-సచిన్ టెండూల్కర్ ట్రోఫీలో భాగంగా భారత్-ఇంగ్లండ్ మధ్య నాలుగో టెస్టు జూలై 23 నుంచి మాంచెస్టర్ వేదికగా ప్రారంభం కానుంది. ప్రస్తుతం ఈ సిరీస్‌లో ఇంగ్లండ్ జట్టు 2-1 ఆధిక్యంలో ఉంది. లార్డ్స్ టెస్టులో గెలవాల్సిన మ్యాచ్‌లో మెన్ ఇన్ బ్లూ ఓడిపోవడంతో సిరీస్‌లో వెనకబడింది. ఈ క్రమంలో మాంచెస్టర్‌లో ఎలాగైనా గెలిచి మూడో టెస్టు ఓటమికి బదులు తీర్చుకోవాలని భారత జట్టు భావిస్తోంది. ఈ క్రమంలో టీమిండియా మాజీ కెప్టెన్ అనిల్ కుంబ్లే కీలక వ్యాఖ్యలు చేశాడు. ఈ సిరీస్‌లో మిగిలిన రెండు మ్యాచ్‌లలోనూ భారత పేసర్ గుర్రం జస్ప్రీత్ బుమ్రాను ఆడించాలని టీమ్‌మెనెజ్‌మెంట్‌ను కుంబ్లే సూచించాడు. కాగా వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా బుమ్రా ఇంగ్లండ్ పర్యటనలో కేవలం మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడతాడని జట్టు సెలక్షన్ సమయంలోనే బీసీసీఐ సెలక్షన్ కమిటీ స్పష్టం చేశాడు. ఇందులో భాగంగానే తొలి టెస్టులో ఆడిన బుమ్రా.. రెండు మ్యాచ్‌కు విశ్రాంతి తీసుకున్నాడు. ఈ స్పీడ్ స్టార్ తిరిగి లార్డ్స్‌లో జరిగిన మూడో టెస్టులో ఆడాడు. ఇప్పుడు కీలకమైన నాలుగో టెస్టులో కూడా బుమ్రా ఆడాలని పలువురు మాజీలు డిమాండ్ చేస్తున్నారు. "ఇండియన్ టీమ్ మెనెజ్‌మెంట్‌లో నేను భాగమై ఉంటే బుమ్రాను కచ్చితంగా మాంచెస్టర్ టెస్టులో ఆడిస్తాను. ఎందుకంటే భారత జట్టుకు ఆ మ్యాచ్ చాలా కీలకం. ఒకవేళ ఈ మ్యాచ్‌లో భారత్ ఓడిపోతే సిరీస్ కథ ముగిసినట్లే. బుమ్రా నాలుగో టెస్టులోనూ కాదు ఆఖరి మ్యాచ్‌లో కూడా ఆడాలి. ముందే మూడు మ్యాచ్‌లు ఆడుతానని బుమ్రా చెప్పొండచ్చు. కానీ ఈ సిరీస్ తర్వాత అతడికి చాలా విశ్రాంతి లభిస్తోంది. కాబట్టి మిగిలిన రెం?డు మ్యాచ్‌లలో కూడా బుమ్రా కచ్చితంగా ఆడాలి.




అతడికి మరింత విశ్రాంతి ఇవ్వాలనుకుంటే, స్వదేశంలో జరిగే సిరీస్‌లకు పక్కనపెట్టండి" అని ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కుంబ్లే పేర్కొన్నాడు.






## వైరల్ అవుతున్న 'విజయ్ దేవరకొండ' స్టంట్

టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న కొత్త సినిమా కోసం గట్టిగానే శ్రమించారు. అందుకు తగ్గట్లుగానే ఆయనకు సంబంధించిన ఒక వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. వరుస ఫ్లాపులతో ఉన్న ఆయన ఈసారి కింగ్‌డమ్ సినిమాతో విజయం అందుకోవాలని చూస్తున్నాడు. ఈ క్రమంలోనే కొద్దిరోజుల క్రితం విడుదలైన టీజర్ మెప్పించేలా ఉంది. 'ఏమైనా చేస్తా సర్... అవసరమైతే మొత్తం తగలబెట్టేస్తా సర్...' అంటూ విజయ్ దేవరకొండ పేల్చిన డైలాగ్ ఇప్పటికీ ట్రెండింగ్‌లోనే ఉంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై  సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. అనిరుధ్ సంగీతం సమకూర్చారు. విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' కోసం ప్రత్యేక శిక్షణ తీసుకున్నాడు. ఇప్పటికే ఆయన మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ తీసుకున్నాడు. అయితే, 'కింగ్‌డమ్' కోసం తన శక్తి సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించి, పాత్రకు తగిన శారీరక, మానసిక శిక్షణ కూడా పొందాడు. యుద్ధ నేపథ్యంతో కూడిన యాక్షన్ డ్రామా కావడంతో, ఆయన పాత్రకు తగినంత ఇంటెన్సిటీ, ఫిజికల్ ప్రెజెన్స్ అవసరం అయ్యింది. అందుకు తగ్గట్టుగానే విజయ్ కష్టపడ్డాడు. తాజాగా విజయ్ చేసిన స్టంట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది. చేతుల సాయం లేకుండా రెండు గోడలను కాళ్ళతో సపోర్ట్ చేసుకుంటూ సుమారు 12 అడుగులపైకి విజయ్ వెళ్తాడు. చాలా కష్టంతో కూడుకున్న ఈ స్టంట్‌ను సులువుగా విజయ్ చేసేశాడు. తమ కోసం విజయ్ చాలా కష్టపడుతున్నాడంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు అక్కడ ఉంది విజయ్ కాదంటూ విమర్శలు కూడా ఎక్కుబెట్టారు. కింగ్‌డమ్ సినిమాలో యుద్ధ సన్నివేశాల కోసం విజయ్ దేవరకొండ శారీరక శిక్షణ పొందాడు. టీజర్‌లో కనిపించిన యాక్షన్ సన్నివేశాలు, విజయ్ కొత్త లుక్ చూస్తే, ఆయన బహుశా ఫిట్‌నెస్, స్టంట్ ట్రైనింగ్‌తో పాటు బాడీ ట్రాన్స్ఫర్మేషన్‌పై కృషి చేసినట్లు తెలుస్తోంది. సినిమాను వేరే స్థాయికి తీసుకెళ్లేందుకు విజయ్ నూటికి నూరు శాతం కృషి చేశాడని నిర్మాతలు పేర్కొన్నారు. జులై 31న ఈ చిత్రం విడుదల కానుంది.



## ఇకపై ఏ సినిమాకీ ఇలాంటి అగ్రిమెంట్ చేయను


"హరి హర వీరమల్లు' లో పంచమి పాత్ర చేశాను. ఈ పాత్రలో ఎన్నో కోణాలున్నాయి. ఈ పాత్రకు తగ్గట్టుగా స్టైలిస్ట్ ఐశ్వర్య నా దుస్తులను, ఆభరణాలను అద్భుతంగా రూపొందించారు" అని నిధీ అగర్వాల్ తెలిపారు. పవన్ కల్యాణ్ హీరోగా నటించిన చిత్రం 'హరిహర వీరమల్లు'. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నిధీ అగర్వాల్ కథానాయికగా నటించారు. ఏఎం రత్నం సమర్పణలో ఎ. దయాకర్ రావు నిర్మించారు. ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ నెల 24న విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం విలేకరులతో నిధీ అగర్వాల్ పంచుకున్న విశేషాలు.  మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో ఓ కల్పిత పాత్రను తీసుకొని 'హరిహర వీరమల్లు' కథ రాశారు. పవన్ కల్యాణ్‌గారు రాబిన్ హుడ్ తరహా పాత్రలో కనిపిస్తారు. 'ఇండియానా జోన్స్' సినిమాకి ఇండియన్ వెర్షన్‌లా మా చిత్రం ఉంటుంది. ఈ చిత్రంలో భరతనాట్యం నేపథ్యంలో ఒక సీన్ ఉంటుంది. ఆ సన్నివేశం చిత్రీకరణ నాకు సవాల్‌గా అనిపించింది. భారీ సినిమా, పవన్ కల్యాణ్‌గారితో నటించే చాన్స్... పైగా ఏఎం రత్నంగారిలాంటి లెజెండరీ ప్రొడ్యూసర్. అందుకే ఆలోచించకుండా ఈ సినిమాకి ఓకే చెప్పాను. ఇంత గొప్ప సినిమాలో పంచమి వంటి శక్తివంతమైన పాత్రలో నటించే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. క్రిష్‌గారు పంచమి పాత్రకు నన్ను ఎంపిక చేశారు. అలాగే జ్యోతికృష్ణగారు సరైన సమయానికి ఈ సినిమా దర్శకత్వ బాధ్యతలు తీసుకొని సినిమాని పూర్తి చేశారు. ఇద్దరూ నాకు ప్రత్యేకమే. ఈ సినిమా షూటింగ్ పూర్తయ్యే వరకు మరో సినిమా ఏదీ చేయకూడదన్నది అగ్రిమెంట్. అందుకే ఈ చిత్రం కోసం ఐదేళ్లు కేటాయించాను. అయితే ఈ సమయంలో ఆర్థికంగా ఇబ్బందులు రాలేదు. ఎందుకంటే నెలకు కనీసం ఒక షాపింగ్‌మాల్ ప్రారంభోత్సవానికైనా వెళ్లేదాన్ని. ఐదేళ్లు ఆగినప్పటికీ ఓ మంచి చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాను. నా కష్టానికి తగిన గుర్తింపు వస్తుందని ఆశిస్తున్నాను.

## అసలు నేనెలా ప్రేమిస్తా.. రూమర్స్‌పై క్లారిటీ



జీంగ్ హీరోయిన్ ్రాలీల ్రపఖఖితం పలు షీాజ్లో ఊనిజూాలు ఛఖూఖి బిజీగా ఉంది. తాజాగా ాానిజీుర్ోిద్ ఙుజ్యారిగా త్వగ ఖందడి ఛఖళఖింది. ఖమే ఈ ఖంగతులు పక్కాుఖెడిత ఖాలీజుడ్ హీరో కారీఖిక్ ఆర్యన్‌తో ఈప్పు ్రపేజుద్ధో ఉందన ాూజుర్ట్ గత కొన్నాళ్లుగా గట్టుగా వినిపిఖుఖిన్నాయి. వీళ్లిద్దూా కలిఖి పనిఛఖుఖిండట్ ఇందుకు కాాణం. తాజాగా ఇంటూర్వ్యా జూాట్లాడుతూ ్రాలీల ఈ పుకార్లతో దీాటు తూ పెల్లి గురించ్ని క్లారిటీ ఇచ్చుఖింది. 'నాయి ల్ ఛఖుఖిన్నాయని చీంతా చీయుకుంటున్నారు. కాా నన్వా ్రపేజుద్ధో పడగలాయి. ్రపతిఖారి చీజ్ఞు నాతో ఉంటోంది. చీయునాఖమే నాపై ాూజుర్ట్ జుఖూఖిన ఉన్నాయి.;ద్ద;క మిజీూమీ్పెళ్లియప్పుడు కూడా నా ్పంట చీజ్ఞు జుచ్చింది. ద్దీంటప్పుడు నన్వా ్రపేజుద్ధో పడతాయి చ్పప్పండి' చీని ్రాలీల క్యూట్‌గా క్లారిటీ ఇచ్చింది. కొన్నిాోజుల ్రకృతం పెల్లి కూతుర్ధా ాెడీ్యాట్చని ్రాలీల ఖళట్ధ్ మీడిజోద్ధో దీళఖ్టు ఛఖింది. దీంతో చీంతా ఈప్పుకు పెల్లి చీని ఫిక్సజ్యాూ. కాా చీది తూ పుట్ట్యాయోజు, ద్దీా బుట్టో =ఖుకెళ్లడం తూ కుటుంబ ఖంప్రపదాజీం చీని చ్పప్పింది. దీంతో కాఖఖి ర్ధాక్ట్ చీజ్యాూ. ఇక పెల్లి విఔజ్ఞ్సు ఖపందించియి ్రాలీల.. తూకు ఇప్పుడు 23 ఏళ్లు చీని, ద్దీా;దన్నా 30 ఏళ్లు జుచ్చుజూకు తూయి చీఖలు పెల్లి ఛఖుకోయని కూడా చ్పప్పుకొచ్చింది. జురి చీప్పుడ్లునా ్రపేజు వాాహజుూ? ;దంఖీ; పెద్దల కుదిర్చియి పెల్లా చీన్ది చూడాలి?





## మోస్ట్ పాపులర్ ఇండియన్ సెలబ్రిటీలుగా ప్రభాస్, సమంత

ప్రముఖ మీడియా సంస్థ ఆర్మాక్స్ ప్రతినెల దేశంలోని సెలబ్రిటీల గురించి సర్వే నిర్వహించి.. టాప్ పొజిషన్‌లో ఉన్న సెలబ్రెటీల జాబితాలను విడుదల చేస్తుందన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే జూన్ నెలకు సంబంధించిన మోస్ట్ పాపులర్ మేల్, ఫిమేల్ స్టార్స్ సర్వే జాబితాను ఆర్మాక్స్ వెల్లడించింది. ఈ లిస్ట్‌లో ప్రభాస్ టాప్ ప్లేస్‌లో నిలిచాడు. ప్రభాస్ తర్వాత మోస్ట్ పాపులర్ నటులలో తమిళ నటుడు దళపతి విజయ్ దక్కించుకున్నాడు. ఆయన తర్వాత ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ మూడో స్థానం సంపాదించారు. పుష్ప సిరీస్‌తో ఆయనకు దేశవ్యాప్తంగా ఫాలోయింగ్ పెరిగిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ నాలుగో స్థానంలో, తమిళ స్టార్ హీరో అజిత్ కుమార్ ఐదో స్థానంలో నిలిచారు. అలాగే మహేశ్ బాబు 6 స్థానంలో, జూనియర్ ఎన్టీఆర్ 7వ స్థానంలో, రామ్ చరణ్ 8వ స్థానంలో, అక్షయ్ కుమార్ 9వ స్థానంలో, నేచురల్ స్టార్ నాని 10వ స్థానంలో నిలిచారు. హీరోయిన్‌లలో స్టార్ సమంత మరోసారి అగ్రస్థానం సంపాదించి తనకు ఎదురు లేదని నిరూపించుకుంది. సమంత తర్వాత 2వ స్థానంలో అలియాభట్, 3వ స్థానంలో దీపిక పదుకొణె, 4వ స్థానంలో త్రిష, 5వ స్థానంలో కాజల్ అగర్వాల్, 6వ స్థానంలో సాయిపల్లవి, 7వ స్థానంలో లేడీ సూపర్‌స్టార్ నయనతార, 8వ స్థానంలో రష్మిక మందన్న, 9వ స్థానంలో కీర్తి సురేష్, 10వ స్థానంలో మిల్కీ బ్యూటీ తమన్నా నిలిచారు.

Ediited Printed & Published Mekkonda Premraj  on behalf MPR publications and Printed  RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,